

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ

08 పేజీలు ఆదివారం 05 నవంబర్ 2023 | www.navatelangana.com

భువనగిరి బరిలో సీపీఐ(ఎం)



- సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు

నవతెలంగాణ-భువనగిరి

సార్వత్రిక ఎన్నికల్లో భువనగిరి నియోజకవర్గంలో సీపీఐ(ఎం) పోటీలో ఉంటుందని దీనిని వామపక్ష సామ్యవాద సామాజిక అభ్యుదయ వాదులు బలపరచాలని ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు అన్నారు. స్థానిక సుందరయ్య భవనంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో చెరుపల్లి మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా సీపీఐ(ఎం) నిరంతరం ప్రజా సమస్యలపై ప్రజా పోరాటాలు నిర్వహిస్తోందన్నారు. ప్రజల తక్షణ సమస్యలపై దీర్ఘకాలిక సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించిన చరిత్ర సీపీఐ(ఎం)కు ఉందన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా తాగు, సాగునీరు, మూసీ జల కాలుష్యం, గోదావరి జలాల సాధనకోసం, బస్వాపూర్, పిల్లాయిపల్లి, గంధమల్ల, బునాదిగాని చిన్ననీటి ప్రాజెక్టులో భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం ఇప్పించడంలో కీలక పాత్ర పోషించి ప్రజల వైపున నిలబడి అనేక దఫాలుగా పోరాటం చేసిన ఘనత సీపీఐ(ఎం)కు ఉందన్నారు. మూసీ జల కాలుష్యంతో రైతులు ఇబ్బందులు పడుతుంటే మూసీని ప్రక్షాళన చేయాలని, నమామిగంగ తరహాలో కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయించాలని, మూసి పోరుయాత్ర, జిల్లా సమగ్రాభివృద్ధి కోసం జన చైతన్య యాత్ర, వీర తెలంగాణ సాయుధ పోరాటంలో అమరులైన వీరులను తలుచుకుంటూ సాయిధ పోరాట వారోత్సవాలు, వ్యవసాయ కార్మిక, రైతు, విద్యార్థి, యువజన, మహిళా పోరాటాలు నిర్వహిస్తూ ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు పాలకులను నిలదీస్తూ ప్రజల పక్షపాతిగా ఉంటున్న సీపీఐ(ఎం)ని భువనగిరి నియోజకవర్గం అభివృద్ధికి ప్రజలు సామాజిక, సామ్యవాద, అభ్యుదయ, ప్రజాతంత్ర పోరాట శక్తులు, ప్రజా సంఘాలు మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా స్థానికంగా అనేక సమస్యలు పేరుకుపోయాయన్నారు. భువనగిరి నియోజకవర్గం మూసీ కాలుష్యంతో, పరిశ్రమల కాలుష్యంతో, ప్రజలు కార్మికులు అనేక ఇబ్బందులు

▸ మిగతా 7లో...

నేరచరితులపై.. నిఘా



- నల్లగొండ జిల్లాలో 5750 మంది బైండోవర్
- ఆర్నెళ్ల పాటు ఆంక్షలు అమలు



నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో నల్లగొండ జిల్లా వ్యాప్తంగా వివిధ నేరాల్లో ప్రమేయం ఉన్న వారిపై నిఘా పెట్టిన పోలీసులు వారిని ఆయా మండలాల తహసీల్దార్ల ఎదుట బైండోవర్ చేశారు. పోలీస్, ఆప్కారి శాఖల అధికారులు తమ స్టేషన్ల పరిధిలో ఉన్న వారిని ముందస్తుగా గుర్తించి లక్ష రూపాయలు లేదా అంతకంటే ఎక్కువ మొత్తానికి బైండోవర్ చేశారు. ఇప్పటివరకు పోలీస్ శాఖ 3250 మంది, ఎక్సైజ్ శాఖకు సంబంధించి 2500 మంది మొత్తం 5750 మంది నేర చరీతులు, అనుమానితులను ఆయా తహసీల్దార్ల ముందు హాజరు పరిచారు. జిల్లావ్యాప్తంగా బైండోవర్ చేసిన వారిపై ఆరు నెలల పాటు ఆంక్షలు విధించారు. ఈ కాలవ్యవధిలో ఎవరైనా బైండోవర్‌ను ఉల్లంఘిస్తే వారి నుంచి నిర్ణిత మొత్తంలో జరిమానాలు వసూలు చేస్తారు. జరిమానాలు చెల్లించకపోతే జైలు శిక్ష విధించనున్నారు. ఎన్నికలవేళ పలు గ్రామాలతో పాటు పట్టణాల్లో గొడవలు జరిగే అవకాశాలు ఉన్నాయి. సమస్యాత్మక ప్రాంతాలపై ఇప్పటికే పోలీసులు దృష్టి సారించారు. అక్కడ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అనుమానిత వ్యక్తులు, గతంలో నేరాలు చేసిన వ్యక్తులను గుర్తించి బైండోవర్ చేశారు.

ఎవరిని బైండోవర్ చేస్తారు...?

హత్యలు, దొమ్మిలు, లైంగికదాడులు, లైంగికదాడికియత్నాలు, దొంగతనాలు, కొట్లాటలు, బెదిరింపులకు పాల్పడేవారు, అనుమానాస్పదంగా తిరిగే వారిపై ఈ ఆంక్షలు విధిస్తారు. అదేవిధంగా కల్తీ కళ్లు, సారా తయారీ, అనుమతి లేకుండా ఇంట్లో మద్యం విక్రయించడం, అనుమతి లేని మద్యాన్ని సరఫరా చేయడం, తదితర చర్యలకు పాల్పడిన వారిని బైండోవర్ చేస్తారు. సెక్షన్ 110 ప్రకారం నేరచరిత్ర కలిగిన వారి నుంచి హామీ పత్రాన్ని తహసీల్దారులు, ఆర్డీవోలు, కలెక్టర్ తీసుకుంటారు. భారతీయ శిక్ష స్మృతిలోని 12వ అధ్యాయంలో ఉన్న

▸ మిగతా 7లో...

రెండో రోజు 31 నామినేషన్లు దాఖలు



నవతెలంగాణ-మిర్యాలగూడ

ఈ నెల 30న జరగనున్న శాసనసభ ఎన్నికలకు గాను శనివారం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 31 నామినేషన్లు దాఖలు అయినట్లు రిటర్నింగ్ అధికారులు పేర్కొన్నారు. నల్లగొండ జిల్లాలో 23మంది, సూర్యాపేట జిల్లాలో నలుగురు, యాదాద్రిభువనగిరి జిల్లాలో నలుగురు నామినేషన్లు దాఖలు చేశారు. నామినేషన్ల కేంద్రాల వద్ద సీఆర్‌పీఎఫ్ బలగాలతో పాటు పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. కేంద్రాల నుంచి 100 మీటర్ల దూరం వరకు రాకపోకలను నిలిపి వేశారు. నామినేషన్లు వేసే అభ్యర్థులతో పాటు ప్రతిపాదించే వారిని మాత్రమే అనుమతించారు.

నల్గొండ జిల్లాలో 23 మంది...

. మిర్యాలగూడ నియోజకవర్గం నుంచి ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసేందుకు ఇద్దరు అభ్యర్థులు తమ నామినేషన్ దాఖలు చేశారు. శనివారం మల్లిడి వెంకటరామ్ రెడ్డి, ధనావత్ ఉషా నాయక్ ఇండిపెండెంట్ గా రెండవ సెట్ లను రిటర్నింగ్ అధికారి చెన్నయ్య కు అందజేశారు. కొత్తగా ఎవరు నామినేషన్ వేయలేదు. మునుగోడు నియోజకవర్గంలో 5 నామినేషన్లు దాఖలయ్యాయి. ఈ నియోజకవర్గంలో బేరి వెంకటేష్, మాధగోని వెంకటేశ్వర్లు, బుసిపాల్ వెంకటయ్య స్వతంత్ర అభ్యర్థులుగా రెండవ సెట్ దాఖలు చేశారు. ఊదరి మల్లేశం మెగావత్ చందు స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్ దాఖలు చేయగా సోషల్ జస్టిస్ పార్టీ ఆఫ్ ఇండియా గౌడ్ నామినేషన్ దాఖలు చేశారు. దేవరకొండలో బీఆర్ఎస్ అభ్యర్థి రవీంద్ర కుమార్ నాయక్, కాంగ్రెస్ అభ్యర్థి నేనావత్

▸ మిగతా 7లో...



పోలింగ్ విధులు, బాధ్యతలపై పూర్తి అవగాహన ఉండాలి

- జిల్లా ఎన్నికల అధికారి హనుమంతు కే.జెండగే

నవతెలంగాణ -భువనగిరిరూరల్

పోలింగ్ రోజున చేయాల్సిన విధులు, బాధ్యతలపై ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు పూర్తి అవగాహన పొందాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కే.జెండగే సూచించారు.శనివారం కలెక్టర్ కార్యాలయ

▸ మిగతా 7లో...

c m y k

తేమ 17శాతం ఉండాలి

- జిల్లా వ్యవసాయ అధికారి-శ్రవణ్ కుమార్

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

రైతులు వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రం కు తరలించే ముందు చెత్తాచెదారం లేకుండా శుభ్రం చేసుకుని ధాన్యాన్ని ఆరబెట్టుకుని తేమ శాతం 17 లోపు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్ పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్దనే అమ్ముకొని ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధరను పొందాలని సూచించారు. మధ్య దళారులకు ఆశ్రయించి మోసపోవద్దన్నారు. వ్యవసాయ అధికారులు బాధ్యతగా ధాన్యాన్ని పరిశీలించి తూకం వేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎడవల్లి గిరి ప్రసాద్, ఏఈఓ ఎం డి లియాఖత్ అలీ, కొనుగోలు కేంద్రం ఇంచార్జ్ రాము పాల్గొన్నారు.

కోమటిరెడ్డి సోదరులకు ఎమ్మెల్యే లింగయ్య క్షమాపణ చెప్పాలి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



గత 10 రోజులుగా సందర్భంగా లేకున్న మా నాయకులు కోమటిరెడ్డి బ్రదర్స్ పైన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వేముల వీరేశం,. ఇటీవల పార్టీలో చేరిన శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్ పై. అనేక అసత్య ఆరోపణలు చేస్తున్న .బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య బేషరతుగా కోమటిరెడ్డి సోదరులకు. ఎమ్మెల్యే లింగయ్య క్షమాపణ చెప్పాలి. అని పార్టీ మండల అధ్యక్షులు బత్తుల ఉషయ్య గౌడ్ మాజీ ఎంపీపీ పబ్బతి రెడ్డి వెంకట్ రెడ్డి, మాజీ జెడ్పిటిసిలు అలుగుబెల్లి రవీందర్ రెడ్డి దూదిమెట్ల సత్తయ్యలు డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కోమటిరెడ్డి బ్రదర్స్ కాంగ్రెస్ పార్టీ కి చేసిన సేవ జిల్లా ప్రజలకు తెలుసు అని తెలంగాణ రాష్ట్ర సాధన కోసం మంత్రి పదవికి రాజీనామా చేసి న ఘనత కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ది అని పేర్కొన్నారు..కాంగ్రెస్ పార్టీలో ఉండి కూడ తెలంగాణ రాష్ట్రం కోసం కొట్లాడిన వ్యక్తులు , పోర్లసిస్ కోసం 9 రోజుల నిరాహార దీక్ష చేసిన వ్యక్తి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అని చెప్పారు.ప్రజ సేవ చేసే వ్యక్తులను ఇలాంటి విమర్శలు సిగ్గుచేటు అన్నారు.2014 తాన ఓటమికి కోమటిరెడ్డి బ్రదర్స్ అంటున్నారు2009 లో కోమటిరెడ్డి బ్రదర్స్ వల్లే నీకు కాంగ్రెస్ పార్టీ టికెట్ వచ్చింది ఒకసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలని సూచించారు.చిరుమర్తి లింగయ్య మాట్లాడిన భాషను వెనక్కి తీసుకొని, వారికి క్షమాపణ చెప్పు అని డిమాండ్ చేశారు.అన్నం పెట్టి, ఆదరించే శక్తి ఉన్న బ్రదర్స్ కోమటిరెడ్డినీకోసం కార్యకర్తలు కష్టపడి గెలిపిస్తే, పార్టీ మారవు అని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి పాశం శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ అయితరాజు యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన మాజీ జెడ్పీటీసీ

నవతెలంగాణ-మునుగోడు



మునుగోడు మండలంలో ఎన్నికల సమయం దగ్గర పడుతున్న కొద్ది మునుగోడు లో మూడు పార్టీలు గుర్తింపు కలిగిన నాయకులపై గురిపెట్టి కండువాలు కట్టే పనిలో నిమగ్నమయ్యారు . అందులో భాగంగా శనివారం మునుగోడు మండల రాజకీయాలలో తమకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు ఉన్న మునుగోడు మాజీ జెడ్పిటిసి , చండూరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జాజుల అంజయ్య గౌడ్ పై కాంగ్రెస్ గురిపెట్టి సొంతగూటికి చేర్చుకుంది. అంజయ్య గౌడ్ గతంలో కాంగ్రెస్ పార్టీలో వార్డు నెంబర్ నుండి ప్రారంభమైన ఆయన రాజకీయ ప్రస్థానం సర్పంచ్ తో పాటు వివిధ పదవులకు ఆయన పోటీ చేశారంటే ఓటమెరుగని నాయకుడుగా తమకు ఒక గుర్తింపు సాధించుకున్నాడు . మునుగోడు కాంగ్రెస్ మండల అధ్యక్షుడుగా పనిచేసి 2014 సంవత్సరంలో జరిగిన ఎన్నికలలో జెడ్పిటిసి గా గెలుపొంది .2019 లో జరిగిన ఎంపీ ఎన్నికల సమయంలో గులాబీ గూటికి చేరారు . గత సంవత్సరం క్రితం చండూరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా నామినేషన్ పోస్టును కేటాయించారు. ఇటీవల జరిగిన మునుగోడు ఉప ఎన్నికలలో బి ఆర్ఎస్ గెలుపు కోసం కీలకంగా పనిచేసిన అంజయ్య గౌడ్ ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్ బాయ్ చెప్పి కాంగ్రెస్ కండువా కప్పుకోవడంతో మునుగోడు బిఆర్ఎస్ కు బిగ్ షాక్ అయింది. ఇంకా ఎన్నికలు ముగిసే సరికి మునుగోడు రాజకీయాల్లో ఎన్ని మలుపులు తిరుగుతాయో నన్నే చర్చ మొదలైంది.

ప్రజా ఎజెండా పై అభ్యర్థులను నిలదీయండి

నవతెలంగాణ-నకిరేకల్

ఓట్ల కోసం గ్రామాలకు వచ్చే పాలక పార్టీల అభ్యర్థులను ప్రజా సమస్యలపై నిలదీయాలని న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఎం. డేవిడ్ కుమార్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక యానాల మల్లారెడ్డి స్మారక భవనంలో ప్రజాసంఘాల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డబ్బు, మద్యం, కులం, మతం పేరుతో తప్పుడు మార్గంలో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉచిత పథకాలు అంటూ ప్రలోభాలకు గురిచేసి గెలవాలనుకునే పార్టీల అభ్యర్థులను ప్రశ్నించాలన్నారు. నిరుద్యోగం, నిరక్షరాస్యత, ఆకలి, దోపిడీ, రైతుల ఆత్మహత్యలు, మహిళలపై దాడులు, మద్యం, డ్రగ్స్, గంజాయి లాంటివి రాష్ట్రంలో రాజ్యమేలుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వీటి నివారణకు ఎలాంటి చర్యలు తీసుకున్నారో అడగాలని కోరారు. ఈ సమావేశంలో న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు ఇందూరు సాగర్, జ్వాల వెంకటేశ్వర్లు, అంబటి చిరంజీవి, పజ్జూరి ఉపేంద్ర, మామిడోజు వెంకటేశ్వర్లు, బివి చారి, బొంగరాల నరసింహ, బొమ్మిడి నగేష్, పోలే పవన్, సిలువేరు జానయ్య అంబటి వెంకటేశం, కుంభం వెంకటేశం, బి రెడ్డి సత్తిరెడ్డి, అయోధ్య, చెరుకు సైదులు, పసుపులేటి సోమయ్య, బండారు వెంకన్న, అనిల్ పాల్గొన్నారు.

అంతిమయాత్రలో ...కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నవతెలంగాణ-మాడుగులపల్లి



మాడుగులపల్లి మాజీ సర్పంచ్, కాంగ్రెస్ నాయకులు, మర్రిగూడ గ్రామపంచాయతీ వాస్తవ్యులు కట్ట లింగారెడ్డి అనారోగ్య సమస్యతో శనివారం మృతిచెందగా విషయం తెలుసుకున్న నల్లగొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మృతుడి గృహానికి చేరుకొని వారి కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబసభ్యులను పరామర్శించారు.పాడెమోసి దహనసంస్కార కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ.కార్యక్రమంలో జెడ్పీటీసీ పుల్లెంల సైదులు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు గడ్డం వేణుగోపాల్‌రెడ్డి,మండల కార్యనిర్వాహక శాఖ అధ్యక్షులు పుల్లెంలనర్సింహ, గ్రామ శాఖ అధ్యక్షులు ఎరుకల వెంకన్న,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నరేష్,మునుగోటి యాదగిరి,కట్ట సిద్దార్థరెడ్డి,కట్టవెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించండి

నవతెలంగాణ-చండూరు

బి ఆర్ స్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర‌రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ శనివారం 1వ వార్డు లోని శివాలయం లో 1వ వార్డు కౌన్సిలర్ కోడి వెంకన్న ఆ పార్టీ ముఖ్య కార్యకర్తలు పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం బి ఆర్ స్ ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారన్నారు. కౌన్సిలర్ కోడి వెంకన్న ఆధ్వర్యంలో వివిధ పార్టీలకు చెందిన 1వ వార్డు యువజన నాయకులు బెల్లంకొండ వినయ్, పెంబల్ల భాను తదితరులు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ కోడి వెంకన్న మాట్లాడుతూ 1వ వార్డు నుండి పార్టీకి అత్యధిక మెజార్టీ సాధించాలని కోరారు. తదనంతరం వార్డులో ఇంటి ఇంటి ప్రచారంలో భాగంగా ప్రతి కుటుంబాన్ని కలిసి ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు రాంగోపాల్, మైనారిటీ అధ్యక్షులు లతీఫ్ పాషా, యువజన నాయకులు మొగుదాల రవి, యూనస్, గణపతి, అజీమ్, చరణ్, శ్రీకాంత్, గణేష్ తదితరులుపాల్గొన్నారు.



కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 6గ్యారెంటీలు అమలు

- వేముల వీరేశం

నవతెలంగాణ- చిట్యాల టౌన్

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రాగానే ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారెంటీ పథకాలను కచ్చితంగా అమలు చేసి మాట నిలబెట్టుకుంటామని నకిరేకల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం అన్నారు. శాసనసభ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం చిట్యాల లో ఆయన ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. స్థానిక శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పరమేశ్వరుని ఆశీస్సులు పొందారు. అనంతరం శాసనమండలి మాజీ వైస్ చైర్మన్ నేతి విద్యాసాగర్ తో కలిసి ప్రచారంలో స్థానికుల ఓట్లను అభ్యర్థించారు. ప్రజల మనసెరిగిన కాంగ్రెస్ పార్టీకి ప్రతి ఒక్కరు ఓట్లు వేసి గెలిపించాలని కోరుతూ అంబేద్కర్ నగర్ లో ఇంటింటి ప్రచారం చేస్తూ ఓటర్లకు 6 గ్యారంటీ పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల పరిశీలకులు పర్వేజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అలుగుబెల్లి రవీందర్ రెడ్డి, గుడిపాటి లక్ష్మీనరసింహ, జడల చిన్న మల్లయ్య, ఎద్దులపురి కృష్ణ ,జంపాల వెంకన్న, మేడిశెట్టి ఉమాశంకర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌క్ భారీ షాక్

నవతెలంగాణ-దేవరకొండ



దేవరకొండ మండలంలోని ముదిగొండ, సేరిపల్లి, పెద్దతండా, చింతపల్లి మండలం నిలువలపల్లి, గొడుకొండ్ల,గన్యానాయక్‌తండాల నుండి వందలాదిమంది బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్, రాష్ట్ర నాయకులు గుత్తా అమిత్‌రెడ్డి ల సమక్షంలో శనివారం బీఆర్ఎస్‌లో చేరారు. అనంతరం దేవరకొండ శాసనసభ నియోజకవర్గ అభ్యర్థిగా శనివారం ఆర్డీవో కార్యాలయంలో నాయకులతో కలిసి ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు సమర్పించారు.ఆయన వెంట నియోజకవర్గ ఇన్ఛార్జి అమిత్‌రెడ్డి, న్యాయవాది గాజుల ఆంజనేయులు, మున్సిపల్ వైస్ చైర్మన్ మహమ్మద్ రహత్‌అలీ,పీఏపల్లి ఎంపీపీ వంగాల ప్రతాపరెడ్డి ఉన్నారు.ఈ కార్యక్రమంలో మారుపాకుల సురేష్‌గౌడ్, టీవీఎన్ రెడ్డి,బొడ్డు గోపాల్‌గౌడ్,కశిరెడ్డి రవీందర్‌రెడ్డి, జైహింద్‌రెడ్డి,రేపాని ఇద్దయ్య, వెంకటేశ్వర్లు, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు సీపీఐ(ఎం) మునుగోడు నియోజకవర్గ సమావేశం

నవతెలంగాణ-మునుగోడు

మునుగోడు మండల మండల కేంద్రంలోని సీపీఐ(ఎం) కార్యాలయం లో ఆదివారం మునుగోడు నియోజ కవర్గం సమావేశం 11 గంటలకు ప్రారంభం కానునట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ సమావేశం కు నియోజక వర్గంలోని అన్ని గ్రామ శాఖలు మండల కమిటీ సభ్యులు సిపిఎం అనుబంధ సంఘాలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి హాజరవుతున్నట్లు పేర్కొన్నారు.

ఆరోగ్య సమస్యలపై చిన్నారులకు అవగాహన

నవ తెలంగాణ -చిట్యాల టౌన్



విద్యార్థులకు చలికాలంలో వచ్చే ఆరోగ్య సమస్యల గురించి తెలియజేసేందుకు చిట్యాల పట్టణంలోని గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నివారణ చర్యలతో ప్రయోగాత్మకంగా చిన్నారులకు పాఠశాల ఉపాధ్యాయులు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ బండి వీణ అనిల్ కుమార్ రెడ్డి, డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, ఏవో పోల గోవర్ధన్, వ్యాయామ ఉపాధ్యాయుడు రాము, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
ఆదివారం | నవంబర్ 5, 2023 | www.navatelangana.com

సీవిజిల్ ద్వారా 187 ఫిర్యాదులు పరిష్కారం

- నోడల్ అధికారులు పూర్తి నివేధికలతో సిద్ధంగా ఉండాలి
- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్రావ్

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్



నోడల్ అధికారులు పూర్తి నివేధికాలతో సిద్ధంగా ఉండాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్రావ్ సూచించారు.శనివారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో నోడల్ అధికారులకు కేటాయించిన విదులపై అదనపు కలెక్టర్ సీహెచ్.ప్రియాంకతో కలసి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సీవిజిల్ ద్వారా అందిన 187 ఫిర్యాదులను నిర్దేశించిన సమయంలో అన్ని పరిష్కరించామన్నారు.ఎన్‌జీఆర్ఎస్ యాప్ ద్వారా 167 ఫిర్యాదులు రాగా 163 పరిష్కరించామని, అలాగే 4 ఫిర్యాదులు పరిశీలనలో ఉన్నాయని తెలిపారు.సమస్యాత్మక పోలింగ్‌కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్ ఏర్పాటు పై తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.వికలాంగులు, వృద్ధులకు పోలింగ్ రోజున ఇబ్బందులు కలగకుండా ఆయా గ్రామాల్లో ఉన్న పోలింగ్ కేంద్రాలలో ట్రై సైకిళ్లతో పాటు ఆటోలను అందుబాటులో ఉంచాలని అలాగే సర్వీస్ అందించేందుకు వాలంటీర్లను ఉంచాలన్నారు.జిల్లాలో ఎంసీసీని పకడ్బందీగా అమలు చేయాలని సంబంధిత కమిటీకి సూచించారు. ఎన్నికల నిర్వహణపై త్వరలో ఓపీఓలకు శిక్షణ ఇవ్వాలని సూచించారు. ఎన్నికల కౌంటింగ్ కేంద్రాలు, విద్యుత్ అలాగే బారికెట్ల ఏర్పాటు పై ఆర్. అండ్ బి ఈ. ఈ యాకుబ్ కు దిశా నిర్దేశ్యం చేశారు. నియమించిన నోడల్ అధికారులు ఎన్నికల నియమావలికి లోబడి తమకు కేటాయించిన విధులు సమర్ధవంతంగా నిర్వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఎప్ఓ సతీష్‌కుమార్, సీపీఓ వెంకటేశ్వర్లు, డీఈఓ అశోక్, ఆడిట్ అధికారి సంతోష్, డీటీడబ్ల్యూ శంకర్, డీఎస్ఓ మోహన్‌బాబు, జిల్లా పశుసంవర్ధక అధికారి శ్రీనివాస్, డీడబ్లూఓ జ్యోతిపద్మ, డీఎం రాంపతి, ఎఫ్‌డీఓ రూపేందర్‌సింగ్, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చలో ఢిల్లీని జయప్రదం చేయాలి



నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్

డిసెంబర్ 4న చేపట్టిన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సామాజిక, ప్రజా సంఘాల నాయకులు నాగారపుపాండు, వ్యవసాయకార్మికసంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లిరాములు,కేవీపీఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి కోటగోపి, బీకేఎంయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ్ల ధనంజయనాయుడు పిలుపునిచ్చారు. శనివారం హుజూర్‌నగర్ పాత బస్టాండ్ వద్ద సంతకాల సేకరణను ప్రారంభించి మాట్లాడారు.దళితులపైన దాడులు,దౌర్జన్యాలను అరికట్టి సామాజిక న్యాయం అమలు జరపాలని కోరుతూ రాష్ట్రపతికి అందజేసేందుకు కోటి సంతకాలు సేకరిస్తున్నామన్నారు.కేంద్రంలో మోడీ అధికారంలోకి వచ్చిన నాటినుండి దళితులకు రక్షణ లేదన్నారు.భిన్నత్వంలో ఏకత్వం సాధించిన మన రాజ్యాంగాన్ని మోడీ సర్కార్ ధ్వంసం చేస్తుందని విమర్శించారు.బీఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో బీకేఎంయూ జిల్లా అధ్యక్షులు రెమిడాల రాజు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కొదమగుండ్ల నగేష్, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పల్లా వెంకటరెడ్డి, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు మర్రి నాగేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పోసణబోయినహుస్సేన్,పఠాన్,మహబూబ్‌అలీ, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను, రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు దుగ్గి బ్రహ్మం,నాయకులు అమరారపు పున్నయ్య, చిలకరాజు శ్రీను, వట్టెపు సైదులు, నందిగామసైదులు, దోసపాటిభిక్షం, రామకృష్ణారెడ్డి, గోపరాజు,నారాయణరెడ్డి, జడ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మోకాలు పూర్తి మార్పిడి శస్త్ర చికిత్స

నవతెలంగాణ-సూర్యాపేట



వివిధ రకాలైన హెల్త్ కార్డ్స్ ద్వారా హెల్తిపై హాస్పిటల్లో మూడు విభిన్న శస్త్ర చికిత్సలు విజయవంతంగా పూర్తి చేశామని వాటిలో ఒకటి జర్నలిస్ట్ హెల్త్ కార్డ్ ద్వారా కూడా జరగటం చేయడం జరిగిందని హాస్పిటల్ వ్యవస్థాపక చైర్మెన్ మతకాల చలపతిరావు తెలిపారు.శనివారం స్థానిక హాస్పిటల్‌లో ఆయన మాట్లాడారు.నూతనకల్ మండలం ఎర్రపహాడ్ గ్రామానికి చెందిన అరవై సంవత్సరాల లింగాల నారాయణ మోకాళ్ళ నొప్పితో బాధపడుతున్న క్రమంలో వారి కుమారుడు సాయికి కలిగి ఉన్న జర్నలిస్ట్ హెల్త్ కార్డు ద్వారా సంపూర్ణ మోకాలు మార్పిడి శస్త్ర చికిత్స నిర్వహించామని ఆయన వివరించారు.ఈ సందర్భంగా నారాయణ కుమారుడు సాయి మాట్లాడుతూ తన తండ్రి ప్రస్తుతం సంపూర్ణ ఆరోగ్యంగా ఉన్నారని హర్షం వ్యక్తం చేశాడు.కాగా కుడకుడ నివాసి విజయ్ బైక్ ప్రమాదంలో ఎడమ మోకాలులో లిగమెంట్ కండర నరం తెగింది.దీంతో ఆయనకు ఇదే హాస్పిటల్లో ఆర్తో స్కోపీ ద్వారా కీ హెూల్ సర్జరీ చేసి వేరే కండరాన్ని వినియోగించి శాస్త్ర చికిత్స పూర్తి చేయడం జరిగిందని పేర్కొన్నారు. చివ్వేంల మండలం రాజానాయక్ తండాకు చెందిన భూక్యాసరోజకు కుడి మోకాలు పూర్తిగా అరిగి పోవడంతో ప్రైవేట్ హెల్త్ ఇన్సూరెన్స్ కార్డు ద్వారా విజయవంతంగా శస్త్ర చికిత్స నిర్వహించామని తెలిపారు. ప్రజలు అవసరమైన హెల్త్‌కార్డ్స్ సద్వినియోగం చేసుకుంటూ తమ ఆస్పత్రిలో సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తిరిగి వెళ్ళగలిగే సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

నివురుగప్పిన నిప్పులా ఉన్న ప్రజావ్యతిరేకత

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్

రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత నివురు గప్పిన నిప్పులా ఉందని, త్వరలో జరిగే ఎన్నికల్లో అది ఓట్ల రూపంలో ఎగిసిపడనుందని నల్లగొండ ఎంపీ ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు.శనివారం పట్టణంలోని విశ్రాంతఉద్యోగుల సంఘం భవనంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగులు, విశ్వాంత ఉద్యోగుల పట్ల అనుసరించిన విధానాలు దారుణంగా ఉన్నాయన్నారు.వారి ప్రయోజనాలను పక్కనపెట్టి ఉద్యోగులను వెట్టి చేయించారన్నారు. రానున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపుతామన్నారు. నియోజకవర్గానికి జరగనున్న ఎన్నికల్లో తాను కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నందున విశ్రాంత ఉద్యోగులు తనకు మద్దతు తెలపాలని కోరారు. అనంతరం విశ్రాంత ఉద్యోగులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని సన్మానించారు.ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయ కులు ఎంబీ.దేవాదానం, కేవీఎన్.మూర్తి, చంద్రశేఖర్, రేపాకుల కోటయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



సాగర్ నీటిని విడుదల చేయాలని వినతి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

నాగార్జునసాగర్ ఎడమ కాల్వ ఆయకట్టు పరిధిలోని వరి పొలాలు ప్రస్తుతం పొట్ట దశలో ఉన్నాయని, నీటిని విడుదల చేసి పంటలను కాపాడాలని అఖిలపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో ఎన్ఎస్పి ఈ ఈ శ్రీనివాస్ కు వినతిపత్రం సమర్పించారు ప్రస్తుతం కనీసం 10 రోజులైనా నీటిని విడుదల చేసినట్లయితే రైతులకు మేలు జరుగుతుందని పంటలకు నష్టం జరగదన్నారు లేనట్లయితే రైతులు లక్షల రూపాయల నష్టపోవాల్సి వస్తుందన్నారు ఈ విషయాన్ని గమనించి అధికారులు సకాలంలో స్పందించి నీటిని విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో రైతు సంఘాల నాయకులు మేకల నాగేశ్వరరావు కొప్పోజు సూర్యనారాయణ దుగ్గి బ్రహ్మం కంబాల శ్రీనివాస్ కాకి అజయ్ దొంతి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి వెంకట్ రెడ్డి నర్సిరెడ్డి బిక్షం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సారెస్పీ కాలువలో పడి వృద్ధుడు మృతి

నవతెలంగాణ-చివ్వెంల



మండలపరిధిలోనిలక్ష్మీనాయక్‌తండా ఆవాసం బడితండాలో ధరావత్ రామచంద్రు (68) శనివారం ఉదయం కాలకృత్యాలు చేసుకోవడానికి వెళ్లి, ఎస్సారెస్పీ కాలువ మీద ఉన్న తాటి మోద్దులు దాటుతుండగా ప్రమాదవశాత్తు కాలు జారి కాలువలో పడి మృతి చెందాడు.బులాకితండాలో ఎస్ఆర్ఎస్పీ కాల్వలో మృతదేహం లభ్యమెందని స్థానికులు తెలిపారు.తండా వాసులు పోలీస స్టేషన్‌కు సమాచారం ఇవ్వడంతో చివ్వెంల పోలీసులు మృతదేహాన్ని సూర్యాపేట జనరల్ హాస్పిటల్‌కు తరలించారు.మృతునికి ఇద్దరు కొడుకులు,కూతుళ్ల ఉన్నారు.జనరల్ ఆస్పత్రిలో మృతుని మృతదేహాన్ని సర్పంచ్ వీరన్న, కాంగ్రెస్ జిల్లా నాయకులు రవికుమార్, స్ప్రైట్ ఇండియన్ సంస్థ చైర్మెన్ పటేల్ శ్రీధర్‌రెడ్డి సందర్శించా సానుభూతి తెలిపారు.

బీఆర్ఎస్‌తోనే మెరుగైన పాలన

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే ప్రజలకు మెరుగైన పాలన అందుతుందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి, సూర్యాపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గుంటకండ్ల జగదీష్ రెడ్డి సతీమణి సునిత జగదీష్ రెడ్డి అన్నారు. శనివారం సూర్యాపేట మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రి ,12 వ వార్డులో బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులతో కలిసి గడపగడపకు వెళ్లి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను, మేనిఫెస్టోను వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు.రెండు పర్యాయాలు ఎన్నికల సందర్భంగా మేనిఫెస్టోలో చెప్పిన వాగ్దానాలన్నిటిని నెరవేర్చిన ఒకే ఒక్క పార్టీ దేశంలో బీఆర్ఎస్ మాత్రమేనన్నారు.సూర్యాపేటలో మంత్రి జగదీశ్‌రెడ్డి చేసిన అభివృద్ధిని గుర్తించి మరోసారి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు.గత పాలకుల హయాంలో అంతర్గత రహదారుల నిర్మాణాలు లేక ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడే వారన్నారు. 2014లో మంత్రి జగదీశ్‌రెడ్డికి వేసిన ఓటు సూర్యాపేట పట్టణంలోని ప్రతి గల్లీని సీసీరహదారిగా మార్చిందనానరు. సూర్యాపేటను దేశంలోనే నెంబర్ వన్ పట్టణంగా తీర్చిదిద్దేందుకు మంత్రి నడుంబిగించారన్న సునీత జగదీశ్‌రెడ్డి, 30 వ తేదీన కారు గుర్తుకు ఓటేసి జరుగుతున్న అభివృద్ధి యజ్ఞంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాపర్తి సైదులుగౌడ్, సోమగాని లింగస్వామిగౌడ్, చెరుకుపల్లి శ్రీనివాస్, రాపర్తి మహేష్ కుమార్, జేర్రిపోతుల భిక్షంగౌడ్, వార్డు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



గాదరిని భారీ మెజార్టీతో గెలిపించాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

నవంబర్ 30న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో తుంగతుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే బీఆర్ఎస్ అభ్యర్థి గాదరి కిషోర్‌కుమార్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆ పార్టీ జిల్లా నాయకులు దూపటి రవీందర్‌కోరారు. శనివారం తిరుమలగిరి మండల పరిధిలోని తాటిపాముల గ్రామంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. ఎమ్మెల్యే కిషోర్ కుమార్ తన 9 సంవత్సరాల కాలంలో నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేశారన్నారు.గతంలో ఏనాడు లేనివిధంగా నియోజక వర్గంలోని అన్ని గ్రామాలు, మండలాలు అభివృద్ధి పథంలో పయనిస్తున్నాయని చెప్పారు. గ్రామాల్లో సాగునీటి కొరత లేకుండా చర్యలు తీసుకున్న ఘనత ఎమ్మెల్యేకే దక్కిందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గడపగడపకు అందించారని చెప్పారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ ఎర్ర శోభా శ్రీనివాస్, ఎంపిటిసి కొర్ణ ప్రవీణ్ నాయకులు చెరుకు సోమయ్య, కోటగిరి నరేష్, దయా యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



గాదరి కిశోర్‌కుమార్ హ్యాట్రిక్ విజయం ఖాయం

నవతెలంగాణ-తుంగతుర్తి

నియోజకవర్గంలో డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ చేసిన అభివృద్ధిని చూసి ప్రజలు ముచ్చటగా మూడోసారి గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు తడకమల్ల రవికుమార్ అన్నారు.శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.గత పాలకుల నిర్లక్ష్యం వలన తుంగతుర్తి ప్రాంతము విద్యా, వైద్యం, రవాణా, వ్యవసాయం మొదలగు అన్ని రంగాలలో వెనుకబడడమే కాకుండా కక్షలతో,గొడవలతో ఈ ప్రాంతం రక్తపుటేరులను పారించిన చరిత్ర కాంగ్రెస్, టీడీపీలకు ఉంద న్నారు. ప్రజలు మరోమారు ఆశీర్వదించి కారు గుర్తుపై ఓటేసి గాదరి కిశోర్‌కుమార్‌ను గెలిపించాలని కోరారు.



కాంగ్రెస్‌కు పెరుగుతున్న ఆదరణ

- ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ-పోచంపల్లి



కాంగ్రెస్ లో చేరికల జోరు ఊపందుకుంది అధికార పార్టీ వీధి కాంగ్రెస్ పార్టీ లో చేరే వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతుందని అధికార పార్టీ మీద అసంతృప్తితో కాంగ్రెస్ పార్టీకి ఆకర్షితులై కారును వదిలి హస్తం గూటికి చేరుతున్నారని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభ అనిల్ కుమార్ రెడ్డి అన్నారు.శనివారం మండలంలోని ఆయా గ్రామాల నుండి భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరికీ అనిల్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు బిఆర్ఎస్ ను నమ్మే పరిస్థితులు లేరని వారంతా మార్పు కోరుకుంటున్నారు. గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయం, బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. పార్టీలో చేరిన వారిలో గోదాసు బాల్ రాజ్, గొదాసు లక్ష్మణ్, సందీప్, బాలకృష్ణ, భాస్కర్, సుధాకర్,శ్రీశైలం, వెంకటేష్ లతో పాటు సుమారు 60మంది పార్టిలో చేరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాక మల్లేశం సామ మధుసూదన్ రెడ్డి సింగల్ విండో డైరెక్టర్ సామ మోహన్ రెడ్డి తడాకా వెంకటేశం భారత లవ కుమార్ జగన్ రెడ్డి రాఘవరెడ్డి బండారు ప్రకాష్ రెడ్డి గునిగంటి రమేష్ వెంకటేశం కుమార్ కౌన్సిలర్లు మోతె రజిత రాజు బోగా భానుమతి విష్ణు ఆయా గ్రామ సర్పంచులు ఉపసర్పంచ్లు వార్డు సభ్యులు ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే సంక్షేమ పథకాలు అమలు

- నల్లగొండ అభివృద్ధే నా ధ్యేయం
- మహిళలతో కలిసి కోలాటం ఆడిన కోమటిరెడ్డి



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని నల్గొండ కాంగ్రెస్ అభ్యర్థి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.శనివారం నల్గొండ పట్టణంలోని 18, 19, 42 వార్డులలో స్థానిక కౌన్సిలర్లు, నాయకులతో కలిసి కోమటిరెడ్డి విస్తృత ప్రచారం నిర్వహించారు.అంతకుముందు తన క్యాంపు కార్యాలయంలో పలువురు కాంగ్రెస్‌లో చేరారు.కాలనీలలో కోలాటాలతో పార్టీ శ్రేణులు, ప్రజలు కోమటిరెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా 18 వార్డు అమూల్య కాలనీలో మహిళతో కలిసి కోమటిరెడ్డి కోలాటం ఆడారు.అనంతరం గడపగడపకు వెళ్లి తనను గెలిపించాలని అభ్యర్థించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల కోసం కాంగ్రెస్ పార్టీ ఈసారి ఆరు గ్యారంటీ స్కీములతో పాటు ఇంకా ఎన్నో సంక్షేమ పథకాలను తన మేనిఫెస్టోలో పెట్టిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలు పేద ప్రజలకు వరమని పేర్కొన్నారు.అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే వీటన్నింటిని కచ్చితంగా అమలు చేసి తీరుతామని అన్నారు.ప్రజలంతా కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండి ఎన్నికల్లో తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీ మోసపూరిత హామీలను ప్రజలు నమ్మవద్దని కోరారు. గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉండి పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేయకుండా ఎన్నికల ముందు మరోసారి ప్రజలను మోసం చేస్తుందని అన్నారు. సీఎం కేసీఆర్ దత్తత పేరుతో నలగొండ ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ విస్మరించాడని అన్నారు. ఇచ్చిన హామీలను ఇంతవరకు అమలు చేయలేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత తాను ఏ స్థాయిలో ఉన్న తనకు రాజకీయ జన్మనిచ్చిన నల్లగొండను మర్చిపోనని అన్నారు. సిద్దిపేట,సిరిసిల్లను మించి అభివృద్ధి చేస్తానని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో నల్గొండ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, 18 వ వార్డు కౌన్సిలర్ గడిగ హిమబిందు శ్రీనివాస్, 19 వార్డు కౌన్సిలర్ గణేష్, సూరెడ్డి సరస్వతి, ఏడు దొడ్ల వెంకటరామిరెడ్డి, నాగమణి, పాశం నరేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శత్రువైన ప్రేమించే గుణం కోమటిరెడ్డి బ్రదర్స్ సొంతం

- వ్యక్తిగత దూషణలపై చిరుమర్తి క్షమాపణ చెప్పాలి
- ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం

నవతెలంగాణ-నకిరేకల్

శత్రువైన ప్రేమించే గుణం కోమటిరెడ్డి బ్రదర్స్ సొంతమని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం పేర్కొన్నారు. శనివారం పన్నాల గూడెం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కోమటిరెడ్డి బ్రదర్స్ తో తనకు ప్రాణహాని ఉందని స్థానిక ఎమ్మెల్యే, బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య చేస్తున్న ఆరోపణలు అసత్య దూరమన్నారు. గత పది రోజులుగా కోమటిరెడ్డి బ్రదర్స్, శాసన మండలి మాజీ డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్ పై చేస్తున్న అసత్య ఆరోపణలు సమంజసం కాదన్నారు. 2009లో ఎమ్మెల్యే టికెట్ ఇప్పించిన కోమటిరెడ్డి బ్రదర్స్ 2014లో నీ ఓటమికి ఎలా కారణమవుతారని ప్రశ్నించారు. జిల్లాలో అభ్యర్థుల దగ్గర వెంకటరెడ్డి పైసలు వసూలు చేశారని నిరాధారణ ఆరోపణలు చేస్తే కార్యకర్తలు సహించరన్నారు. జిల్లాలో ఎవరికి ఏ ఆపద వచ్చినా సహాయం చేసే గుణం ఉన్న కోమటిరెడ్డి బ్రదర్స్ ను విమర్శించడం పట్ల ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు. చిరుమర్తికి టికెట్ ఇవ్వకుంటే పోటీ చేయమని టికెట్ ఇప్పించింది కోమటిరెడ్డి బ్రదర్స్ కాదా.. అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ పార్టీలోకి పోయిన తర్వాత నాలుగు పైసలు జమ కాగానే ఎదుగుదలకు పునాది అయిన వారిని విమర్శించడం పట్ల ప్రజలు ఈసడించుకుంటున్నారని పేర్కొన్నారు. రాజగోపాల్ రెడ్డి కెసిఆర్ ను గద్దె దించేందుకే బిజెపిలోకి వెళ్లాడని, బిజెపి, బిఆర్ఎస్ ఒక్కటే అని తెలుసుకొని తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరారని చెప్పారు. నకిరేకల్ నియోజకవర్గం వదిలి నలగొండ, మునుగోడులో ప్రచారం చేస్తానని అంటున్నావ్. అంటే నకిరేకల్ లో గెలవనని నువ్వే డిసైడ్ అయినావా.. అని ప్రశ్నించారు. అంత గొప్ప స్థాయి గల వారి తోటి చాలెంజ్ చేయడం నీ స్థాయికి తగిన పని కాదని హితవు పలికారు. కోమటిరెడ్డి బ్రదర్స్, నేతి విద్యాసాగర్ తో పాటు తనపై వ్యక్తిగత విమర్శలు చేస్తున్న చిరుమర్తికి నోటీసులు ఇవ్వాలని జిల్లా ఎలక్షన్ కమిషన్కు విజ్ఞప్తి చేశారు టిపిసిసి అధికార ప్రతినిధి నకిరేకంటి ఏసు పాదం, కేతపల్లి పిఎసిఎస్ చైర్మన్ బొల్లా వెంకట్ రెడ్డి ,డిసిసి ప్రధాన కార్యదర్శి యాస కరుణాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ పన్నాల రంగమ్మ రాఘవరెడ్డి, నాయకులు బచుపల్లి గంగాధర్ రావు, సకినాల రవి, లింగాల వెంకన్న, గాధగోని కొండయ్య, గాజుల సుకన్య, వలిశెట్టి స్వప్న, పెద్ది యాదగిరి పాల్గొన్నారు.



మునుగోడు ఉప ఎన్నికల్లో ఓడి మతిభ్రమించి మాట్లాడుతున్న రాజగోపాల్‌రెడ్డి

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్



మునుగోడు ఉప ఎన్నికల్లో కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఓడి పోయి మతిభ్రమించి రోజుకో మాట మాట్లాడుతున్నాడని బీఆర్ ఎస్ మునుగోడు ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి విమర్శిం చారు. శనివారం చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని లక్కారం గ్రామంలో ఆకాశ్ ప్రజాఫౌండేషన్ ఛైర్మన్ దుబ్బాక ఆకాశ్‌రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపాలిటీకి చెందిన వంద మంది యువకులు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ప్రభాకర్‌రెడ్డి వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్క నాటి నీరుపోశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2018లో రాజగోపాల్‌రెడ్డి మునుగోడు ప్రజలకు మాయమాటలు చెప్పి గెలిచాడన్నారు. గెలిచిన తర్వాత మునుగోడు అభివృద్ధిని పట్టించుకోలేదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇవ్వడం లేదని అసత్యపు ప్రచారాలతో 18వేల కోట్ల కాంట్రాక్టుకు బీజేపీకి అమ్ముడుపోయాడని ఆరోపించారు. ఉప ఎన్నికలో ఓడిపోయి మునుగోడులో కనిపించకుండా పోయాడన్నారు. ఎన్నికలు రావడంతో మళ్లీ మునుగోడు గుర్తకు వచ్చిందన్నారు. కంఠంలో ప్రాణం ఉన్నంత వరకు బీజేపీలోనే ఉంటానని చెప్పి, నాలుగైదు రోజుల్లో కాంగ్రెస్‌లో చేరాడని దుయ్యబట్టారు. కాంగ్రెస్ నుండి బీజేపీకి, బీజేపీ నుండి మళ్లీ కాంగ్రెస్‌కు వచ్చి మతిభ్రమించి తిరుగుతున్నాడని విమర్శించారు. చలమల్ల కృష్ణారెడ్డి సైతం కాంగ్రెస్‌లోనే ఉంటానని చెప్పి బీజేపీలో చేరాడని, ఆ ఇద్దరూ మాట మీద నిలబడే వ్యక్తులు కాదని, దొందూదొందేనన్నారు. కారు గుర్తుకు ఓట్లు వేసి భారీ మెజార్టీతో తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో ఛైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, బీఆర్ఎస్ మున్సిపాలిటీ అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, గ్రంథాలయ ఛైర్మన్ ఉడుగు మల్లేశ్‌గౌడ్, మాజీ మార్కెట్ ఛైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు పాశం సంజయ్‌బాబు, దుబ్బాక శ్రీనివాస్‌రెడ్డి, శశిధర్‌రెడ్డి, గుండెబోయిన వెంకటేశ్‌యాదవ్, సుర్కంటి నవీన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా

- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-ఆత్మకూర్‌ఎం



ఈనెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో తనకు ఓట్లు వేసి గెలిపించి ఆశీర్వదించినట్లయితే ఆలేరు నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాఅని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య ప్రజలను కోరారు. శనివారంమండలంలోని రాయిపల్లి, సర్వేపల్లి, తిమ్మాపురం, మొరిపిరాల, కాల్వపల్లి, సింగారం, మోదుగుంట, చిన్న గూడెం, కొరటికల్, ఆత్మకూరు గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి తప్ప, ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి గత తొమ్మిదిన్నర సంవత్సరాలుగానియోజకవర్గఅభివృద్ధినిపట్టించుకోలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తోనే యువతకు ఉపాధి కలుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీచెయ్యి గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్, జడ్పిటిసి నరేందర్ గుప్తా, మండల ప్రధాన కార్యదర్శి ముద్దసాని సిద్ధులు, పిఎసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి మల్లేశం, సర్పంచులు జే నగేష్, జామ యాదయ్య, ఎంపీటీసీ సోలిపురం మల్లారెడ్డి,మండల ఓబిసిఅధ్యక్షులుబత్తినిఉప్పలయ్య,మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధిసాధ్యం

నవతెలంగాణ- చింతపల్లి



కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని దేవరకొండ మాజీ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ అన్నారు.శనివారం టీడీపీ మండల అధ్యక్షులు యాచారపు రవీంద్రగౌడ్ టీడీపీకి రాజీనామా చేసి అనంతరం బాలునాయక్ సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు.ఈ సందర్భంగా బాలునాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మొత్తంలో ఇంద్రమ్మ ఇల్లు లేని గ్రామం లేదన్నారు.బడుగు,బలహీన వర్గాలకు అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ పనిచేస్తుందని తెలిపారు.రవీంద్రగౌడ్ మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గం లో అత్యధిక మెజార్టీతో బాలునాయక్‌ను గెలిపించుకుంటామన్నారు.కాంగ్రెస్ మండల అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణ్ ఇంకా 23 రోజులు మాత్రమే మిగిలిందని, ప్రత్యేక కార్యకర్త సైనికులాగా పనిచేసి దేవరకొండ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలన్నారు.ఈ కార్యక్రమంలో డీసీసీ వైస్‌ప్రెసిడెంట్ దొంతంసంజీవరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం వింజమూరు మాజీ సర్పంచ్ వాంకుడవతో శక్రునాయక్, గజ్జల వెంకట రెడ్డి,తిరుపతినాయక్ పాల్గొన్నారు.



కారు ప్రచార జోరు

- లబ్ధిదారులను కలవడమే లక్ష్యం
- ఉమ్మడి జిల్లాలో పర్యటిస్తూ నియోజకవర్గంలో ప్రచారం చేస్తున్న మంత్రి
- గడపగడపకు వెళుతూ ప్రచారంలో నిమగ్నం

నవతెలంగాణ-సూర్యాపేట

శాసన సభ ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్ది జిల్లాలోని బీఆర్ఎస్ అభ్యర్థులు ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నారు. ఇప్పటికే ప్రచారంలో పలువురు అభ్యర్థులు దూసుకు పోతుండగా అధినేత కేసీఆర్ సభల ఏర్పాటుతో వచ్చిన జోష్‌తో పాటు ప్రచారాల అస్త్రాలకు మరింత పదును పెట్టి స్పీడ్ పెంచారు.ఈ క్రమంలో కేసీఆర్ రూపొందించిన మేనిఫెస్టోతో పాటు అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి అభ్యర్థులు కృషి చేస్తున్నారు. ప్రధానంగా విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి ఉమ్మడి జిల్లాలోని 12 నియోజకవర్గాలలో పర్యటిస్తూనే తన నియోజకవర్గంలో ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. ఈసారి కూడా అన్ని స్థానాల్లో అభ్యర్థులు గెలుపొందడానికి గాను ఆయన తీవ్రంగా కృషి చేస్తున్నారు.కొన్ని ప్రాంతాల్లో అసమ్మతి ఉండడంతో గ్రామాలు, మండలాలలో పర్యటిస్తూ వారిని బుజ్జగిస్తూ మండలాల వారీగా సభలు, సమావేశాలు ,ర్యాలీలు ఏర్పాటు చేస్తూ వారిని చురుకుగా పాల్గొనేలా ప్రోత్సహిస్తున్నారు. ఈ క్రమంలో జిల్లాలో ప్రచారంపై బీఆర్ఎస్ అభ్యర్థులు ప్రచార గేరును మార్చారు. ప్రచార అస్త్రాలకు మరింతగా పదును పెడుతూ జగదీశ్‌రెడ్డి ప్రజల్లోకి వెళుతున్నారు.అధినేత కేసీఆర్ ప్రచారంపై దిశా నిర్దేశం చేయడంతో అదే స్పీడ్ తో ఆయన గ్రామ గ్రామాన గడపగడపకు బిఆర్ఎస్ చేరే విధంగా ప్రచారంలో నిమగ్నమయ్యారు. ప్రధానంగా ప్రభుత్వం ద్వారా నియోజకవర్గంలో వివిధ పథకాల ద్వారా లబ్దిపొందిన వారి ఇంటికి ,ఇంటికి తిరిగి ఓటు అభ్యర్థించే దిశగా జగదీశ్‌రెడ్డి సమాయత్తమవుతున్నారు. ఈ క్రమంలోనే ఉమ్మడి జిల్లాలోని కొన్ని నియోజకవర్గాలలో పర్యటిస్తూనే సూర్యాపేట నియోజకవర్గంలో కూడా ప్రచారంలో లోటు రాకుండా చూస్తున్నారు. ప్రధానంగా ఉమ్మడి జిల్లాలోని అన్ని స్థానాలలో సిట్టింగ్‌లకే టికెట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. ఇప్పటికే అభ్యర్థులు వారి నియోజకవర్గాలలో జోరుగా ప్రచారాన్ని సాగిస్తున్నారు. నియోజక వర్గాలలో మండలాల వారీగా సభలు ,సమావేశాలు ,ర్యాలీలు, రహస్య సమావేశాలు నిర్వహించడంతోపాటు అలిగిన వారిని బుజ్జగిస్తున్నారు.మరికొంత మందికి జగదీశ్‌రెడ్డి నేరుగా ఫోన్లు చేసి మాట్లాడుతున్నారు.ఇంకొంతమందిని అవసరమైతే కేసీఆర్, కేటీఆర్‌ల చెంతకు తీసుకెళ్లి బుజ్జగిస్తున్న విషయం తెల్సిందే. ఇది కాక ఎన్నికల ప్రచారం మండల, గ్రామస్థాయి బాధ్యతలను పార్టీ శ్రేణులకు అప్పగిస్తున్నారు.అభ్యర్థుల ప్రకటనతో ఒకటి రెండు నియోజకవర్గాలలో మొదట్లో అసమ్మతి ఉన్నప్పటికీ అభ్యర్థులతోపాటు అధిష్టానం అసమ్మతి, అసంతృప్త వాదులతో చర్చించారు. వారందరిని కలుపుకుంటూ ప్రచారంలో భాగస్వాములను చేస్తున్నారు. ప్రస్తుతం పార్టీపరంగా అభ్యర్థులకు కొన్ని నియోజకవర్గాల్లో అసమ్మతి ఉన్నట్లు తెలుస్తుంది.ఎన్నికల సమయం దగ్గర పడుతున్నందున అభ్యర్థులు ప్రచారంపై మరింత దృష్టి సారించారు.ఎన్నికల మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్ల ప్రయత్నంలో అభ్యర్థులు ఉన్నారు.ప్రధానంగా అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి పనులను సంక్షేమపథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఓట్లను అభ్యర్థిస్తున్నారు. ప్రచారానికై ప్రత్యేక వాహనాలను సమకూర్చుకుంటూ నియోజకవర్గంలో కళాకారులతో కలిసి గ్రామ గ్రామాన ప్రచారం చేస్తున్నారు.తాము ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి పనులను ప్రజల ముందు ఉంచుతున్నారు. వారి వారి నియోజకవర్గాలలో ప్రత్యర్థులకు దీటుగా ప్రచారాన్ని నిర్వహిస్తూ పనిలో పనిగా ప్రతి పక్షాల నాయకులను ,కార్యకర్తలకు గాలం వేస్తున్నారు.ప్రధానంగా ఎన్నికలు అయిపోయేంత వరకు అభ్యర్థులు నియోజకవర్గాలను వదిలి బయటకు రావద్దని కేసీఆర్ ఆదేశించడంతో జిల్లాలోని జగదీశ్‌రెడ్డి, గాదరి కిషోర్‌కుమార్,బొల్లం మల్లయ్య యాదవ్,సైదిరెడ్డి లు నియోజకవర్గాల్లోనే మకాం వేశారు. నియోజకవర్గంలో ప్రతిరోజు రెండు మూడు మండలాలలో గల గ్రామాలలో ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట, తుంగతుర్తి లలో అభ్యర్థులను ప్రకటించకపోవడంతో జగదీశ్ రెడ్డి ,గాదరి కిషోర్ కుమార్ లు ప్రచారానికి బ్రేక్ ఇవ్వకుండా కారు స్పీడును పెంచారు. కాగా జగదీశ్‌రెడ్డి ఆపరేషన్ ఆకర్ష్ పేరుతో ప్రధాన పార్టీలకు చెందిన వారిని ముగ్గులోకి లాగుతున్నారు.ఈ క్రమంలోనే ఆయా పార్టీలకు చెందిన ముఖ్య నేతలు పార్టీలో చేరేందుకు సంసిద్ధమవుతున్నారు. ఇదే కాక పరిపాలనలో నాయకులు, కార్యకర్తలకు ఏమైనా లోటు పాట్లు జరిగి ఉంటే వాటిని పట్టించుకోవద్దని ఈసారి అందరికీ న్యాయం చేస్తానని జగదీశ్‌రెడ్డి నేరుగా ఫోన్‌లో సంభాషిస్తున్నట్టు తెలిసింది. ప్రధానంగా కాంగ్రెస్‌లో టికెట్ పోరు నెలకొనడంతో దానిని జిల్లా మంత్రి ఆయుధంగా చేసుకొని కాంగ్రెస్‌లో అసంతృప్తిగా ఉన్న వారిపై నిఘా పెట్టారు. అదేవిధంగా అన్ని పార్టీలలో అసమ్మతితో ఉన్నవారిని తనవైపు తిప్పుకునేందుకు ఆపరేషన్ ఆకర్ష్ వినియోగిస్తున్నట్టు తెలిసింది. ఏది ఏమైనప్పటికీ కేసీఆర్ ఆదేశాలతో జగదీశ్‌రెడ్డి జిల్లా కేంద్రంలో మకాం వేసి లబ్దిదారులను కలిసే ప్రయత్నం చేస్తున్నారు.ఇదిగాక గ్రామాల్లో బుల్లెట్‌పై తిరుగుతూ వినూత్నరీతిలో ప్రచారంలో దూకుడు పెంచారు.దీంతో పాటు ఆయన సతీమణి సునీత కూడా ప్రతిరోజూ వార్డుల్లో ఇంటింటికీ తిరుగుతూ పట్టణ ప్రజలను ఆకట్టుకుంటున్నారు.వారు చేస్తున్న కృషి మరి ఏ మేరకు నెరవేరుతుందో వేచి చూడాలి.



'మునుగోడులో రాజగోపాల్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి'

నవతెలంగాణ-చౌటుప్పల్

మునుగోడు నియోజకవర్గంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్‌పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నర్సింహాగౌడ్ కోరారు. శనివారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని ఆ పార్టీ క్యాంపు కార్యాలయంలో మున్సిపాలిటీలోని 11 వార్డుల అధ్యక్షులు, కార్యవర్గం, ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేసేందుకు ప్రతి కార్యకర్త సైనికునిలా పనిచేయాలని తెలిపారు. కాంగ్రెస్ మేనిఫెస్టోను ప్రజలకు వివరించాలని కోరారు. కాంగ్రెస్‌తోనే మునుగోడు అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఈ సమావేశంలో 8వ వార్డు కౌన్సిలర్ కొయ్యడ సైదులుగౌడ్, బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఉబ్బు వెంకటయ్య, మున్సిపల్ మాజీ అధ్యక్షులు మొగుదాల రమేశ్‌గౌడ్, మున్సిపాలిటీ ప్రధానకార్యదర్శి పందుల రాజేశ్‌గౌడ్, కల్లెం దయాకర్‌రెడ్డి, పల్చం శ్రీను, బండమీది వెంకటేశ్, యూసుఫ్, పెద్దగోని రమేశ్‌గౌడ్, కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, చింతల సాయిలు, బొబ్బిళ్ల మురళి, పాలడుగు వెంకన్న, అబ్బాస్ బేగం, రాంబాబు, శివ పాల్గొన్నారు.



ఆశీర్వదించండి.. అభివృద్ధిని కొనసాగిస్తా..

నవతెలంగాణ- మద్దిరాల

మరో సారి ఆశీర్వదించి అసెంబ్లీ కి పంపండి..మిగిలిపోయిన అన్ని పనులను పూర్తి చేసి అభివృద్ధిని కొనసాగిస్తానని శాసన సభ్యులు గాదరి కిశోర్‌కుమార్ కోరారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మండలంలోని రెడ్డిగూడెం,రామచంద్రాపురం, గుమ్మడవెల్లి, చందుపట్ల, కుంటపల్లి, కుక్కడం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ఈ ప్రభుత్వం అభివృద్ధి చేసిందన్నారు.దీనిని ప్రజలు గమనించి మరోసారి బీఆర్ఎస్‌ను అధికారంలోకి తీసుకురావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఎస్ఏ రజాక్, సర్పంచుల ఫోరం మండలఅధ్యక్షుడు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి, వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు,మండల నాయకులు, భారీ సంఖ్యలో కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అమలవుతున్న సంక్షేమ పథకాలే కారు గుర్తుకు ఓటు బ్యాంక్

- మేనిఫెస్టో చూసి ప్రతిపక్షాల మైండ్‌బ్లాక్
- ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్

నవతెలంగాణ-కోదాడరూరల్



ఇంటింటికి పకడ్బందీగా అమలవుతున్న సంక్షేమ పథకాలే కారు గుర్తుకు ఓటు బ్యాంకు అని శాసనసభ్యులు బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. శనివారం మండలం లోని బీక్యాతండా, రామలక్ష్మీ పురం, ఎర్రవరం, గణపవరం గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇప్పటివరకు జరిగిన అభివృద్ధి బీఆర్ఎస్ వల్లే జరిగిందన్నారు. ఇకపై కూడా అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే నేను. ఎప్పుడూ ప్రజల సంక్షేమ అభివృద్ధి కోసమే పాటు పడుతున్నానని తెలిపారు.బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల ప్రకటనలో, మేనిఫెస్టో విడుదలలో, ప్రచారంలో ఎట్టైతే ముందు ఉందో రేపు జరిగే ఎన్నికల్లో కూడా విజయం సాధించడంలో బీఆర్ఎస్ ముందుంటుందన్నారు.బీఆర్ఎస్ మేనిఫెస్టో చూసి ప్రతిపక్షాల మైండ్ బ్లాక్ అయ్యిందన్నారు.కేసీఆర్ ప్రవేశపెట్టిన దళితబంధు, రైతుబంధు, ఉచిత కరెంటు, ఆసరా పెన్షన్ వంటి సంక్షేమ పథకాల పేర్లు మార్చి కాంగ్రెస్ గ్యారెంటీల పేరుతో మోసం చేసే ప్రయత్నం చేస్తుందన్నారు.అదే బీఆర్ఎస్ మేనిఫెస్టోకి, హామీలకు ముఖ్యమంత్రి కేసీఆర్ గ్యారెంటీ అన్నారు..తెలంగాణలో 93 లక్షల పైగా కుటుంబాలకు కేసీఆర్ బీమా.. ప్రతి ఇంటికి ధీమా పథకం రూ.5 లక్షల బీమా ఇస్తామన్నారు.తెలంగాణ అన్నపూర్ణ పథకం పేరుతో తెల్ల రేషన్‌కార్డు దారులకు సన్న బియ్యం ఇస్తుందన్నారు.ఆసరా పెన్షన్ రూ.2016 నుండి రూ.5016 పెంపు అధికారంలోకి మొదటి సంవత్సరం రూ.3016 చేసి 5 సంవత్సరాల్లో రూ.5016 చేస్తామన్నారు.వికలాంగుల పెన్షన్ రూ.4016 నుండి రూ.6016 పెంపు,రైతుబంధు పథకం ఎకరానికి రూ.10,000 నుండి రూ.16,000 వేలకు పెంపు,మొదటి సంవత్సరం ఎకరానికి రూ.12,000 చొప్పున ఇచ్చి పెంచుతూ రూ.16,000 ఇవ్వడం జరుగుతుందన్నారు.సౌభాగ్య లక్ష్మీ పథకం అర్హులైన ప్రతి మహిళకు రూ.3,016లు భృతి ఇస్తామన్నారు.అర్హులైన వారికి రూ.400లకే గ్యాసి సిలిండర్,అక్రిడిటేషన్ కార్డున్న ప్రతి జర్నలిస్ట్ కుటుంబానికి రూ.400లకే గ్యాస్ సిలిండర్ ఇస్తామన్నారు.ఆరోగ్య లక్ష్మీ పెంపు ఆరోగ్య లక్ష్మీ రూ.15లక్షలకు పెంచడం జరుగుతుందన్నారు.బీసీలకు లక్ష రూపాయల ఆర్థిక సాయం,దళితబంధు కొనసాగుతుందన్నారు.కర్నాటకలో కాంగ్రెస్ గ్యారంటీలు పూటకొకటి ఎగిరిపోతున్నాయన్నారు.ఆరునెలలకే కర్ణాటక అతలాకుతలం అవుతున్నదన్నారు.ఈకార్యక్రమంలో మాజీ ఇన్‌చార్జి శశిధర్‌రెడ్డి,ఎంపీపీ చింతకవిత రాధారెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు బానోత్ అంబేద్కర్, పాముల మస్తాన్, పొట్ట శ్రీ విజయ కిరణ్, మండల నాయకులు, సొసైటీ చైర్మెన్, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికి కాంగ్రెస్ కార్యక్రమంలో అనిల్ కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-భువనగిరి రూరల్



వలిగొండ మండలం లోని కేర్చిపల్లి, మొగిలిపాక,వెల్వర్తి గ్రామాల్లో జరిగిన ఇంటింటికి కాంగ్రెస్ ప్రచారంలో భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరై, మాట్లాడారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలపై ప్రజలకు వివరించారు. గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరించినప్పుడు ప్రజల నుంచి అనుహ్య స్పందన వస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీ లను అందరికి వివరించారు. మూడు గ్రామాల నుండి సుమారుగా 200 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కాంగ్రెస్ లోకి భారీగా చేరికలు

పోచంపల్లి మండలం ముక్తాపూర్ గ్రామంలో ఈరోజు భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఇంటింటికి కాంగ్రెస్ ప్రచారంలో పాల్గొన్నారు. వారికి గ్రామ మహిళలు మంగళ హారతులతో ఘన స్వాగతం పలికగా గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయం, బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం వివిధ పార్టీలకు చెందిన నాయకులు కుంభం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో గోదాసు బాల్ రాజ్, గొదాసు లక్ష్మణ్, సందీప్, బాలకృష్ణ, భాస్కర్, సుధాకర్,శ్రీశైలం, వెంకటేష్ లతో పాటు సుమారు 60మంది పార్టిలో చేరారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

'సంక్షేమ పథకాల అమలు బీఆర్ఎస్‌తోనే సాధ్యం'

నవతెలంగాణ-తుంగతుర్తి

అభివృద్ధి, సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రాన్ని పరుగులు పెట్టిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ముచ్చటగా మూడోసారి హ్యాట్రిక్ ముఖ్యమంత్రిగా ఎన్నుకొని రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్లడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య అన్నారు.శనివారం మండల పరిధిలోని సింగారంతండా,కాశీతండాగ్రామాలలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి తిరిగి సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని సూచించారు.ప్రజల కోసం నిరంతరం పనిచేసే డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్, సర్పంచ్ పద్మ శంకర్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
యాదాద్రి భువనగిరి
ఆదివారం | నవంబర్ 5 2023 | www.navatelangana.com

గొర్రెల మేకల పెంపకందారులను ఆదుకోవడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

● జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి మద్దెపురం రాజు

నవతెలంగాణ-గుండాల



గొర్రెల మేకల పెంపకందారులను ఆదుకోవడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని గొర్రెల మేకల పెంపకందారుల సంఘం జిల్లా కార్యదర్శి మద్దెపురం రాజు అన్నారు.శనివారం గుండాలలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ 2017లో ప్రారంభించిన గొర్రెల పంపిణీ పథకం ఏడేళ్లు గడచినా పూర్తి చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.యాదాద్రి భువనగిరి జిల్లాలో గొర్రెలు రాని 13000 మంది,గుండాల మండలంలో 836 మంది లబ్ధిదారుల ఖాతాలో నగదు బదిలీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లబ్ధిదారుల ఖాతాలో నగదు జమ చేయని పక్షంలో గ్రామాల్లో ఓట్ల కోసం వచ్చే బీఆర్ఎస్ నాయకులను సమస్యలపై ఎక్కడికక్కడ నిలదీయాలని పిలుపునిచ్చారు.గొర్రెల పంపిణీ పథకం అమలులో ప్రభుత్వానికి పారదర్శకత,చిత్తశుద్ధి లేకపోవడం వల్ల అమలులో విఫలమయిందని విమర్శించారు. దుబ్బాక,హుజురాబాద్, నాగార్జునసాగర్ నియోజకవర్గాల ఉపఎన్నికలు జరిగినప్పుడల్లా ఆయా నియోజకవర్గాలకు మాత్రమే గొర్రెల పంపిణీ పరిమితం చేసి గొల్ల,కురుమలను ఓట్ల కోసం మభ్యపెట్టింద్రు తప్ప పథకం అమలులో ప్రభుత్వానికి కొంచెమైన చిత్తశుద్ధి లేదని అన్నారు.మండలంలోని పశు వైద్యశాలల్లో పనిచేస్తున్న వెటర్నరీ సిబ్బంది గొర్రెల కాపరులకు అందుబాటులో ఉండటం లేదని అన్నారు.559 జీవో ప్రకారం ప్రభుత్వ భూములను మేత కోసం కేటాయించాలని,వృత్తిరీత్యా ప్రమాదాల్లో చనిపోయిన గొర్రె కాపరులకు 10లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని,ఉచిత గొర్రెల బీమా పథకం అమలు చేసి చనిపోయిన గొర్రె ఒక్కంటికి పదివేల రూపాయల నష్టపరిహారం,50 ఏండ్లు కలిగిన వారికి ఆసరా పింఛన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

'ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిని గెలిపించాలి'

నవతెలంగాణ-వలిగొండరూరల్



వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ముద్దసాని కిరణ్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కేర్చిపల్లి గ్రామంలోబీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలింపిచాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. మండలంలోని నాతాళ్లగూడెం, వెంకటాపురం గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలసమావేశం నిర్వహించి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్రెడ్డి గెలుపుకోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తుమ్మల వెంకట్ రెడ్డి, కొమిరెల్లి సంజీవరెడ్డి, సామ రాంరెడ్డి, మోటే నర్సింహ, కొత్త నర్సింహ, మద్దెల మంజుల, ఏనుగు అంజిరెడ్డి, కీసర్ల సత్తిరెడ్డి, నల్లబోలు నర్సింహ,వీరమల్ల బాలేశ్వర్ పాల్గొన్నారు.

బీఅర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థికి డిపాజిట్ రావద్దు

● కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం

నవతెలంగాణ- రామన్నపేట



బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థికి డిపాజిట్ దక్కకుండా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త, నాయకులు కష్టపడి పని చేయాలని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని నిదానపల్లి గ్రామ సర్పంచ్ గుత్తా నరసింహారెడ్డిబీఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వేముల వీరేశం కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి, రాహుల్ గాంధీ ప్రధాని అయితే ప్రజలకు స్వేచ్ఛ లభిస్తుందన్నారు. నిజాయితీతో పార్టీ కోసం పని చేయాలన్నారు. రాహుల్ గాంధీ, సోనియా గాంధీ ప్రకటించిన 6 గ్యారంటీలతో ప్రజల జీవితాలలో మార్పు వస్తుందని నమ్ముతూ ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తున్నారన్నారు. నకిరేకల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ ఖాళీ అయిపోయిందని, బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున కాంగ్రెస్ లో చేరుతున్నారన్నారు. పార్టీలో చేరిన వారిలో బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు గంగుల వెంకట రాజారెడ్డి, నిదాన్ పల్లి మాజీ సర్పంచ్ లు కొండ బుచ్చిబాబు, భీమనబోయిన చంద్రయ్య, ఉప సర్పంచ్ నాగపాక లక్ష్మణ్, వార్డు సభ్యులు కొండ మల్లేష్, కడారి మల్లేష్, భాశమల్ల బాలరాజు, నారపాక ఆశోక్, మల్లయ్య, బొడిగె రంగయ్య, పబ్బతి అంజనేయులు, మధుసూదన్ రెడ్డి, సూధాకర్ రెడ్డి, శేఖర్, ఆశోక్ రెడ్డి, లక్ష్మాపురం గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు బత్తుల మల్లేష్, రామన్నపేట పట్టణానికి చెందిన వందలాదిమంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గాదే శోభ రాణి, నాయకులు పున్న రమేష్, అయ్యాడపు నర్సిరెడ్డి, నల్ల వెంకటరెడ్డి, అప్పం రామేశ్వరం, దొమ్మాటి లింగారెడ్డి, రామిని రమేష్, శంబాల వెంకటేష్‌పాల్గొన్నారు.

వంగాల స్వామి గౌడ్ దశదిన కర్మ



విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల

నవతెలంగాణ-వలిగొండ రూరల్

ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన రాజకీయ నేత వంగాల స్వామి గౌడ్ దశదిన కర్మను ఆయన స్వగ్రామం నెమిలకాల్వలో శనివారం నిర్వహించారు. ఈ దశదినకర్మలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి పాల్గొని స్వామి గౌడ్‌చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. మంత్రితోపాటు జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, ఎమ్మెల్యేలు పైళ్లశేఖర్ రెడ్డి, కంచర్ల భూపాల్ రెడ్డి, రాష్ట్ర గీతకార్పొరేషన్ చైర్మన్ పల్లే రవికుమార్, మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్, బీఆర్ఎస్‌రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర రెడ్డి, తెలంగాణ ఉద్యమ నేత చెరుకు సుధాకర్, వలిగొండ మార్కెట్ కమిటీ చైర్మన్ పైళ్ల రాజవర్ధన్ రెడ్డి, వంగాల వెంకన్న, బీఆర్ఎస్ మండల పార్టీఅధ్యక్షుడు తుమ్మల వెంకట్ రెడ్డి, మొగుళ్ల శ్రీనివాస్, గూడూరు శివశాంత్ రెడ్డి, గూడూరు శ్రీధర్ రెడ్డి, కొమిరెల్లి సంజీవరెడ్డి తదితరులునివాళి అర్పించారు.

కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ-రాజపేట

బీఆర్ఎస్‌మండల అధ్యక్షులు నాగీర్తి రాజిరెడ్డి సహా ముఖ్య నేతలు, ప్రజాప్రతినిధులు శనివారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. గ్రామ సర్పంచ్ ఆడపు ఈశ్వరమ్మ శ్రీశైలం, మండల రైతు బంధు సమన్వయ సమితి అధ్యక్షుడు గౌటే లక్ష్మణ్, రఘునాథపురం గ్రామ సర్పంచ్ శ్రవణ్,మాజీ సర్పంచ్ అంకతి బాలయ్య, వీరితోపాటు మాజీ సర్పంచ్లుబీఆర్ఎస్ పార్టీ నాయకులు సుమారు 400 మంది కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సమక్షంలో మూకుమ్మడిగా కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్ గౌడ్ ,కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి పెంటయ్య గౌడ్, యువతఅధ్యక్షులు ఇంజ నరేష్, పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఎన్నికల ఇన్‌చార్జిని కలిసిన మాజీ జెడ్పీటీసీ

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

మునుగోడు బీఆర్ఎస్ ఎన్నికల ఇన్‌చార్జి మాజీ రాజ్యసభ సభ్యులు రాపోలు ఆనంద భాస్కర్‌ను మండల మాజీ జెడ్పిటిసి పెద్దింటి బుచ్చిరెడ్డి శనివారం హైదరాబాదులో కలిసి శాలువాతో సన్మానించారు.బీఆర్ఎస్ పార్టీ నుంచి బిజెపిలోకి వెళ్లిన పెద్దిటి బుచ్చిరెడ్డి తిరిగి బీఆర్ఎస్‌లోకి తిరిగి రావడంతో మునుగోడు ఎన్నికల ఇన్‌చార్జిని కలిసినట్టు తెలిపారు. కార్యక్రమంలో చౌటుప్పల్ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మునగాల ప్రభాకర్ రెడ్డి,విజయ్ కుమార్ పాల్గొన్నారు.

మునిపంపులలో కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-రామన్నపేట



రామన్నపేట మండల మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు గాదె శోభరాణి అద్వార్యంలో శనివారం మండలంలోని మునిపంపుల గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ, మండల మహిళా అధ్యక్షురాలు గాదె శోభరాణి ఓటర్లను కలుసుకొని తెలంగాణ రాష్ట్రంలో సవ్యమైన పాలన సాగడానికి చెయ్యి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ఇంచార్జ్ శాంత ఫిలిప్, రచ్చ విజయ, రచ్చ పద్మ తల్లపల్లి దనమ్మా, పాల్గొన్నారు.

'ఐలయ్య గెలుపు ఖాయం'



జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శి దేశెట్టి చంద్రశేఖర్

నవతెలంగాణ-బొమ్మలరామరం

ఆలేరు నియోజకవర్గంలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని అందుకే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య గెలుపు ఖాయమని జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శి దేశెట్టి చంద్రశేఖర్ అన్నారు. శనివారం నవతెలంగాణ తో మాట్లాడుతూ.. గత పది సంవత్సరాలుగా ఆలేరులో ఎలాంటి అభివృద్ధి నోచుకోలేదని. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి పనులే గ్రామాలలో దర్శనమిస్తున్నాయని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో వచ్చాక రియల్ ఎస్టేట్ అధికారులు మాత్రమే బాగుపడ్డారని అన్నారు. ఎదవారు ఇంకా పేదవారుగానే మిగిలిపో యారన్నారు. పేదవారికి కడుపునిండా అన్నం దొరకాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని ధీమా వ్యక్తం చేశారు. ప్రతి ఒక్క యువకుడు కాంగ్రెస్ పార్టీ కోసం సైనికుల పని చేయాలని, కార్యకర్తలకు అండగా నిలుస్తుందన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ వార్డు సభ్యులు

నవతెలంగాణ-భువనగిరి రూరల్



భువనగిరిమండలంలోని రామచంద్రాపురం గ్రామానికి చెందిన వార్డు సభ్యులు పబ్బాల నాగేష్, బోయిని లక్ష్మీ వెంకటేష్ భువనగిరి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. ఏకగ్రీవంగా ఎన్నికైన గ్రామ పంచాయతీలకు ఇవ్వాల్సిన 25 లక్షల నిధులు ఈ ప్రభుత్వం ఇవ్వనందునే కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పాశం శివానంద్,ఉపసర్పంచ్ మైలారం మౌనిక బాలక్రిష్ణ, గ్రామశాఖ ఎడమ పెంటయ్య, భువనగిరి వెంకటేష్,సుర్వంగ రవి,చందు, నర్సింగరావు లు పాల్గొన్నారు.

పెద్ద కొండూరు చెరువు భూములను కబ్జా చేస్తున్నారని ఫిర్యాదు



నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ మండలం పెద్ద కొండూరు చెరువు భూములను కబ్జా చేస్తున్నారని ఆరోపిస్తూ మత్స్యపారిశ్రామిక సహకార సంఘం నాయకులు శనివారం జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు.కూసుకుంట్ల రాంరెడ్డి భూమి పెద్ద కొండూరు చెరువు లోపల సర్వే 106లో ఉన్నది. సర్వేనెంబర్106 పక్కనే 107 ప్రభుత్వ భూమి ఉంటుంది107 లో ఉన్న ప్రభుత్వ భూమిని కూసుకుంట్ల రాంరెడ్డి మరికొంత బీఆర్ఎస్ నాయకులు చెరువు భూమిలో మట్టిపోపిచ్చి కబ్జా చేసుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో పెద్ద కొండూరు మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు మోర లింగస్వామి,ఉపాధ్యక్షులు దొంతరబోయిన శ్రీరాములు,కార్యదర్శి యాట బాలరాజు, డైరెక్టర్లు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



నవతెలంగాణ-బొమ్మలరామారం

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని సింగిల్ విండో చైర్మన్ గుదే బాల్ నరసయ్య అన్నారు.మండల కేంద్రంలో శనివారం ఇంటింటికి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టును ప్రజలకు వివరించారు. అనంతరం మాట్లాడుతూ.. ఆలేరు నియోజకవర్గంలో గొంగిడి సునీత మహేందర్ రెడ్డిని మూడోసారి గెలిపించాలని కోరారు.అందరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేశామని అన్నారు. కాంగ్రెస్, బిజెపి మాయమాటలు నమ్మి మోసపోవద్దని అన్నారు.ఈ కార్యక్రమంలో భువనగిరి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కుశంగుల సత్యనారాయణ, గ్రామ శాఖ అధ్యక్షులు కుక్కదూగు ఉపేందర్, ఉప సర్పంచ్ జూపల్లి భరత్, సెక్రెటరీ గుర్రాల లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీటీసీ మైలారం రామకృష్ణ,కుక్కుదూగు గణేష్, బండి మహేష్ గౌడ్,కట్ట శ్రీకాంత్ గౌడ్, బోనకుర మల్లేష్, శాంతి చారి,వేణు యాదవ్, కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గాదరికే మాఓటు..మళ్లీ గెలిపించుకుంటాం



నవతెలంగాణ-తిరుమలగిరి

తుంగతుర్తి నియోజకవర్గంలో దశాబ్ద కాలంలోనే అన్ని రంగాలలో అభివృద్ధి చేసి సర్వతో ముఖాభివృద్ధికి పాటుపడిన మా గాదరికే మా ఓటు అని, అసెంబ్లీ ఎన్నికల్లో మూడోసారి మళ్లీ గెలిపించుకుంటామని మండల పరిధిలోని మొర్రికుంటతండా గ్రామ సర్పంచ్ ధరావత్ దేవానాయక్ అన్నారు.శనివారం ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలు తీసుకొచ్చి తెలంగాణ రాష్ట్రంలో తండాలు, ఆదివాసి గ్రామాలను పంచాయతీలుగా మార్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందన్నారు.రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం 3146 తండాలు ఆదివాసీ గ్రామాలను గ్రామపంచాయతీలుగా చేశారని, గిరిజనులు గృహఅవసరాల కోసం 101 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించారన్నారు.కేసీఆర్ ఆదేశాల మేరకు తుంగతుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో తిరుమలగిరి మండలంలో 9 తండాలను గ్రామ పంచాయతీలుగా చేశారన్నారు.వాటిలో మొర్రికుంటతండా గ్రామపంచాయతీ నుండి మొదటిసారి బీఆర్ఎస్ సర్పంచ్‌గా గెలిచి గాదరి సహకారంతో 881 జనాభా 740 ఓట్లు 8 వార్డులు కలిగిన తండాను సమృద్ధిగా అభివృద్ధి చేసుకోగలిగామన్నారు.ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలతో తండాలో 115 మందికి ఆసరా పెన్షన్లు, 352 మందికి రైతుబంధు, రూ.2.10కోట్లతో బీటీ రోడ్డు, రూ.40 లక్షలతో మిషన్ భగీరథ వాటర్‌ట్యాంక్,రూ.20 లక్షలతో గ్రామపంచాయతీ భవనం ఇవే కాకుండా ప్రకృతివనాలు, శ్మశానవాటిక, స్వచ్ఛమైన తాగునీరు, సీసీరోడ్లు, వీధిలైట్లు కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి ఎస్సారెస్పీ కాలువల ద్వారా గోదావరి నీళ్ల మండలంలోని మా ఆవాస ప్రాంతంలోకి తొలుత ప్రవేశించడం ద్వారా గ్రామంలోని రైతులు పూర్తిస్థాయిలో భూములను సాగు చేసుకునే విధంగా అభివృద్ధి చేశారన్నారు.ఇలా ఒక్క తండాలోనే కాకుండా మండలంలోని నూతన గ్రామ గ్రామపంచాయతీలుగా ఏర్పడిన ప్రతిఒక్క తండాల్లో ఇదే తరహాలో అభివృద్ధి జరిగిందన్నారు.నియోజకవర్గవ్యాప్తంగా గ్రామాలనే కాకుండా తండాలను సైతం గ్రామపంచాయతీలుగా మార్చి తండాల అభివృద్ధికి పాటుపడిన గాదరికే మా ఓటు అని రాబోయే అసెంబ్లీ ఎన్నికలు నవంబర్ 30న మళ్లీ ఓటు వేసి మెజారిటీతో గెలిపించుకుంటామన్నారు.

బీఆర్ఎస్ గెలిపిద్దాం

- జై గౌడ జాతీయ అధ్యక్షులు డాక్టర్ బట్టి కోట రామారావు

నవతెలంగాణ - భువనగిరి

ఉమ్మడి యాదాద్రి జిల్లాలో బిఆర్ఎస్ అత్యధిక మెజారిటీతో గెలిపించాలని జై గౌడ్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వట్టికోట రామారావు గౌడ్ అన్నారు. శనివారం బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2014 ముందు పాలించిన ప్రభుత్వాలు గౌడ కులాన్ని ఏమాత్రం పట్టించుకోలేదని తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ గారు గౌడ కులస్తులకు తాటి చెట్ల కిస్తీ ను మాఫీ చేశారన్నారు. వైన్స్ లలో రిజర్వేషన్ కల్పించారని, రైతులు చనిపోతే భీమాను కూడా గౌడ కులస్తులకు ఏర్పాటు చేశారని ఇంకా ఎన్నో కార్యక్రమాలు గౌడ కులస్తుల కోసం చేశారన్నారు. ఈ ప్రాంత ఎమ్మెల్యే గౌడ కులస్తులకు ఒక బంధువుగా ఏ ఆపద వచ్చినా గౌడ కులస్తులకు తాను అండగా ఉన్నారన్నారు. మరొక సారి భువనగిరి బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఫైళ్ల శేఖర్ రెడ్డి గారిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గౌడ కుల బంధువులను కోరారు. ఈ కార్యక్రమంలో జై గౌడ్ యూనివర్సిటీ విద్యార్థి సంఘం నాయకులు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ డాక్టర్ అమరేందర్ గౌడ్ , అబ్బ గాని వెంకట్ , జడల యెశిల్ గౌడ్ పాల్గొన్నారు



6న సీపీఐ(ఎం) నియోజకవర్గస్థాయి సమావేశం

నవతెలంగాణ -నకిరేకల్

సీపీఐ(రెం) నకిరేకల్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం ఈనెల 6న పట్టణంలోని కమల్ గార్డెన్ లో నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల తెలిపారు. శనివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఈ సమావేశంలో అసెంబ్లీ ఎన్నికలలో తీసుకోవాల్సిన కర్తవ్యాలు, తగిన ప్రణాళిక రూపొందించుకోవడం జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి రాష్ట్ర నాయకులు హాజరవుతున్నారని తెలిపారు. సమావేశానికి జిల్లా కమిటీ, మండల కమిటీ సభ్యులు, శాఖా కార్యదర్శులు, ప్రజాసంఘాల బాధ్యులు, ముఖ్య కార్యకర్తలు హాజరుకావాలని కోరారు.

'మల్లయ్య యాదవ్‌ను గెలిపించాలి'

నవతెలంగాణ-మునగాల

బీఆర్ఎస్ అభ్యర్థి బొల్లం మల్ల య్య యాదవ్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆ పార్టీ సీనియర్ నాయకులు సుంకర అజయ్‌కుమార్,మునగాల సింగిల్ విండో చైర్మన్ కందిబండ సత్యనారాయణ కోరారు.శనివారం మండల పరధిలోని వివిధ గ్రామాల్లో పార్టీ అభ్యర్థి విజయాన్ని కాంక్షిస్తూ గడపగడపకు కార్యక్రమం నిర్వహించారు.మునగాల కృష్ణానగర్,మాధవరంలో విస్తృతంగా పర్యటించి మాట్లాడారు.కేసీఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలే మరోసారి విజయానికి దోహదం చేస్తాయని ధీమా వ్యక్తం చేశారు.ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలు తెలంగాణ లో అమలు జరుగుతున్నాయని గుర్తు చేశారు.రైతుబంధు, రైతుబీమా, వ్యవసాయానికి 24 గంటలకరెంట్ అందిస్తూ రైతులకు అండగా నిలిచారని తెలిపారు. కోదాడ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ గెలుపు తథ్యమన్నారు.తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు తొగరు రమేష్, ఎలకా వెంకటరెడ్డి,తాడువాయి సింగిల్ విండో చైర్మన్ తొగరు సీతారాములు, మునగాల,కృష్ణానగర్ సర్పంచులు చింతకాయల ఉపేందర్,వీరంరెడ్డి లింగారెడ్డి,నాయకులు నల్లపాటి నాగరాజు, ఎల్పీ రామయ్య,మునగాల ఉపసర్పంచ్ లంజేపల్లి వెంకయ్య, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మండల అధ్యక్ష పదవి
బీసీలకు కేటాయించాలి: చీర మహిపాల్

నవతెలంగాణ -రాజాపేట

బీఆర్ఎస్ మండల అధ్యక్ష పదవి బీసీలకు కేటాయించాలని మండల బీసీ నాయకులు సీనియర్ జర్నలిస్టు చీర మహిపాల్ పార్టీ అధిష్టానానికి సూచించారు. పార్టీ ఆవిర్భావం నాటి నుంచి2001 నుండి ఒకే సామాజిక వర్గానికి పార్టీ అధ్యక్ష పదవి కేటాయించడం జరిగిందని తెలిపారు బీసీలు జెండాలు మోయడానికి, జే జేలు కొట్టడానికి పరిమితమయ్యారని తెలిపారు. ఓట్లు మావి, ఓర్పు మాది, శ్రమ బీసీలది పదవులు మాత్రం ఒకే వర్గానికి అని ప్రశ్నించారు. బీసీలకు మండల పార్టీ అధ్యక్ష పదవి కేటాయించనిచో తీవ్ర పరిణామాలు బిఆర్ఎస్ పార్టీ ఎదుర్కొంటుందని తెలిపారు మండలంలోని బీసీలందరూ ఏకమై కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. ఇప్పటికైనా బీసీలకు మండల పార్టీ అధ్యక్షుడు కేటాయించి, బీసీలకు తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

ఎమ్మెల్యేగా సునీతను గెలిపించాలని బిక్షమయ్య గౌడ్ ప్రచారం

నవ తెలంగాణ- ఆలేరు టౌన్



బీఆర్ఎస్ ఆలేరు శాసనసభ నియోజకవర్గ అభ్యర్థిగా, ఎమ్మెల్యే గొంగిడి సునీత ని గెలిపించాలని కోరుతూ మాజీ శాసనసభ్యులు బూడిద. బిక్షమయ్యగౌడ్,టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి ఆలేరు పట్టణంలో శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు.సునీతకు మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వస్పరి. శంకరయ్య పాల్గొన్నారు.

నేరచరితుల పై నిఘా

మొదటిపేజీ తరువాయి...

489ఏ, 489 బి, 489 సి, 489 డి సెక్షన్ల కింద శిక్షర్హమైన నేరాలను చేయటం, ప్రయత్నించడం, వాటిని ప్రోత్సహించే వారిని కూడా బైండోవర్ చేస్తారు.

మంచి ప్రవర్తనతో ఉంటానని...

మంచి ప్రవర్తనతో ఉంటానని ఏ వివాదాల్లో తల దూర్చనని రాసిచ్చేదే బైండోవర్ బాండ్. వ్యక్తిపై గతంలో ఉన్న నీరారోపణలను బట్టి లక్ష రూపాయల నుండి ఐదు లక్షల రూపాయల వరకు బైండోవర్ చేస్తారు. గతంలోని నేర ప్రవృత్తి కలిగిన వ్యక్తికి బైండోవర్ లో ఇద్దరు పూచికత్తు ఉండాలి. బైండోవర్ చేసిన వ్యక్తి జరిమానా చెల్లించకపోతే పుచికత్తు గా ఉన్న వాళ్ళు చెల్లించాల్సి ఉంటుంది. వారు కూడా చెల్లించకపోతే బైండోవరైన వ్యక్తితో పాటు పూచికత్తు ఉన్న వారిని కూడా జైలుకు పంపే అధికారం ఆయా మెజిస్ట్రేట్ లకు ఉంటుంది.

లా అండ్ ఆర్డర్ ఫాలో కావాల్సిందే..
జిల్లా ఎస్పీ కే. అపూర్వరావు

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు అన్ని చర్యలను తీసుకుంటున్నాం. సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక నిగా పెట్టాం. ప్రతి ఒక్కరూ లా అండ్ ఆర్డర్ ఫాలో కావాల్సిందే. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదు. వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటాం. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే డయల్ 100 ద్వారా సమాచారాన్ని తెలియజేయాలి.

భువనగిరి బరిలో సీపీఐ(ఎం)

మొదటిపేజీ తరువాయి...

పడుతున్నారన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం భువనగిరి నియోజకవర్గ బరిలో సీపీఐ(ఎం)ను ఆదరించాలని వారు కోరారు. వీరితోపాటు రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగ నర్సింలు, కల్లూరు మల్లేశం, దోనూరు నర్సిరెడ్డి, మేక అశోక్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నరసింహ, మాయ కృష్ణ, సిర్పంగి స్వామి, బొల్లు యాదగిరి, జల్లెల పెంటయ్య, బండారు నరసింహ, గంగాదేవి సైదులు, బొడ్డుపల్లి వెంకటేష్, గుండు వెంకటనర్సు, గుంటోజు శ్రీనివాస్ చారి, దోడ యాదిరెడ్డి, అవ్వారు రామేశ్వరి, గడ్డం వెంకటేష్, ఎంఏ ఇక్బాల్, బోలగాని జయరాములు, వనం ఉపేందర్, పాల్గొన్నారు.

2వరోజు 31 నామినేషన్లు దాఖలు

మొదటిపేజీ తరువాయి...

బాలు నాయక్ తో పాటు మరో ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు రమావత్ గోపాలకృష్ణ, నామినేషన్ వేశారు. నాగార్జునసాగర్ నుండి ముగ్గురు పానుగోతు లాలా సింగ్, తక్కలపల్లి కోటేశ్వరి నామినేషన్ దాఖలు చేయక గదే సైదిరెడ్డి రెండో సెట్ నామినేషన్ వేశారు. నల్గొండ నుంచి సొల్లేటి ప్రభాకర్, గండికోట వెంకటలక్షన్, రేకుల సైదులు, చింత కింది స్వామి కుమార్ నామినేషన్ దాఖలు చేశారు. వడ్డబోయిన సైదులు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నుండి నామినేషన్ వేశారు. నకిరేకల్ నుంచి బోడ అశ్విని కుమార్ ఇండిపెండెంట్, పెడమయా మధు ఇండిపెండింట్ గా నామినేషన్ వేశారు.

సూర్యాపేట జిల్లాలో...

జిల్లాలో నాలుగు నామినేషన్లు దాఖలయ్యాయి 90-కోదాడ నియోజక వర్గంలో ఇండిపెండెంట్ గా తండు ఉపేందర్, గంగిరెడ్డి కోటి రెడ్డి ఇండిపెండెంటుగా నామినేషన్లు వేశారని, 91-సూర్యాపేట నియోజక వర్గంలో పోతుల యాదగిరి ఇండిపెండెంట్ గా నామినేషన్ అలాగే 96-తుంగతుర్తి నియోజక వర్గంలో దేవర జానయ్య రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా నామినేషన్ వేశారని మొత్తం నాలుగు నామినేషన్లు స్వీకరించామని తెలిపారు. 89-హుజూర్ నగర్ నియోజక వర్గం లో నామినేషన్లు దాఖలు కాలేదు.

యాదాద్రి భువనగిరి జిల్లాలో...

జిల్లాలో మొత్తం నాలుగు నామినేషన్ దాఖలు అయ్యాయి భువనగిరి నుంచి పాండు, ఇండిపెండెంట్గా పూస శ్రీనివాస్ తెలంగాణ పునర్ నిర్మాణ సమితి తరపున నామినేషన్ వేశారు. టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి తరపున రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షులు కొలువుల అమరేందర్ రెడ్డి రెండు సేటు నామినేషన్ వేశారు.

పోలింగ్ విధులు, బాధ్యతలపై పూర్తి అవగాహన ఉండాలి

మొదటిపేజీ తరువాయి...

సమావేశ మందిరంలో ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు పోలింగ్ విధులు, బాధ్యతలు పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించగా, కలెక్టర్ హాజరై, మాట్లాడారు. పోలింగ్ రోజున నిర్వహించే విధుల పట్ల, ఇవిఎం యంత్రాల పట్ల పూర్తి అవగాహన పొందాలని తెలిపారు. పోలింగ్ ఏజెంట్లకు సీక్రెసి ఓటింగ్, పోలింగ్ నియమాలపై వివరించాలని, పోలింగ్ ప్రారంభానికి 90 నిమిషాల ముందు మాక్ పోలింగ్ నిర్వహించే విధానంపై వారికి వివరించాలని, పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో మాక్ పోలింగ్ జరపాలని, మాక్ పోలింగులో తక్కువ కాకుండా 50 ఓట్లు వేయాలని, రిజల్ట్ చూసిన తర్వాత ఈవీఎం యంత్రాన్ని క్లియర్ చేయాలని, అనంతరం అసలైన పోలింగుకు సన్నద్ధం కావాలని సూచించారు. బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లు, వి.వి. ప్యాట్లను పోలింగ్ కేంద్రాలలో అమర్చడం, హ్యాండ్ బుక్ లోని ప్రతి అంశాన్ని తెలుసుకొని ఉండాలని, హ్యాండ్ బుక్ లో సూచించిన విధంగా మొత్తం పోలింగ్ సామగ్రిని సేకరించుకోవాలని, ఫారములు, స్టాట్యుటరీ, నాన్ స్టాట్యుటరీ కవర్స్, మెటీరియల్స్, మాక్ పోల్ సర్టిఫికెట్ ఇచ్చే విధానంపై, ఇవిఎం యంత్రాలలో క్లోజ్, రిజల్టు, క్లియర్ వ్యవస్థలపై, వీవీప్యాట్ లో 7 సెకన్లలో వచ్చే స్లిప్స్ పై, పోల్ జరిగే సందర్భంలో కంట్రోల్ యూనిట్, వీవీప్యాట్, బ్యాలెట్ యూనిట్లలో ట్రబుల్ షుట్స్ పై అవగాహన పొందాలన్నారు. మాక్ పోల్ సందర్భంగా కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్లలో ఏదైనా పనిచేయకపోయినా దానిని మాత్రమే మార్చాలని, పోలింగ్ జరిగే సందర్భంలో మాత్రం ఏది పనిచేయకపోయినా అన్నింటిని మార్చాలని, ఈ సందర్భంగా మాక్ పోల్ తిరిగి నిర్వహించాలని సూచించారు. ఓటర్లకు అవసరమైన సహాయం అందించడానికి బూత్ లెవల్ ఆఫీసర్ల ద్వారా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని తెలిపారు.జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏ భాస్కరరావు కూడా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్ హరినాథ రెడ్డి, అసెంబ్లీ స్థాయి మాస్టర్ ట్రైనర్స్ శిక్షణా కార్యక్రమాలను నిర్వహించారు.

కేసీఆర్ మాటలు నమ్మితే మోసపోతాం



- ఒక్కసారి కాంగ్రెస్‌కు అవకాశం ఇవ్వండి
- భువనగిరి అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

గ్రామాల్లో విస్తృత ప్రచారం

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

కేసీఆర్ మాటలు నమ్మితే తెలంగాణ ప్రజలు మోసపోతారని, రైతు రుణమాఫీ చేయని బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఈ నెల 30న జరిగే ఎన్నికలలో తగిన గుణపాఠం చెప్పాలని కాంగ్రెస్ భువనగిరి అభ్యర్థి కుంభ అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ద్వారానే ప్రజా పాలన కొనసాగుతుందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే ప్రజలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. శనివారం మండల పరిధిలో ఆయా గ్రామాలలో పెద్ద రావుల పల్లి కపిరాయిపల్లి ముక్తాపూర్ జలాల్పురం మెహన్ నగర్ పోచంపల్లి పెద్దగూడెం రేవనపల్లి జగత్ పల్లి విస్తృతంగా పర్యటించి గ్రామాలలో మహిళలు తిలకం దిద్ది పూలవర్షంతో అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళుతూ సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చిందని కాంగ్రెస్ వస్తేనే తెలంగాణ ప్రజలు భవిష్యత్తు ముడిపడి ఉందని ఆరు పథకాలు ఆరు గ్యారెంటీ ఇంటింటికి తిరుగుతూ చారం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే పార్టీలతో సంబంధం లేకుండా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతాయన్నారు .ప్రజలంతా ఈ ఎన్నికల్లో తనకు అండగా ఉండి గెలిపిస్తే వారి కష్టసుఖాల్లో పాలుపంచు కుంటానన్నారు. 2018 లో ఓడిపోయిననిత్యం ప్రజల్లోనే ఉంటూ ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న నాకు ఒక్క సారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఆ మండల అధ్యక్షులు పాక మల్లేశం తడక వెంకటేశం సామ మధుసూదన్ రెడ్డి సామ మోహన్ రెడ్డి మరి నరసింహారెడ్డి జగన్ రెడ్డి రాఘవరెడ్డి బండారు ప్రకాష్ రెడ్డిభారత లవ కుమార్ గునిగంటి రమేష. వెంకటేశం.కౌన్సిలర్లుమోటే రజిత రాజు భోగా భానుమతి విష్ణు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

అధికారం మకుటం కాదు.. పనిచేయడానికి ఆయుధం

- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

నవతెలంగాణ-నేరేడుచర్ల

అధికారం మకుటం కాదు..పనిచేయటానికి ఆయుధంగా వినియోగించుకున్నామని హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు.శనివారం నేరేడుచర్ల పట్టణంలో బీఆర్ఎస్ కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు.హుజూర్‌నగర్ నియోజకవర్గంలో రూ.4వేలకోట్లతో అభివృద్ధి పనులు, 56 కోట్ల రూపాయలతో సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత బీఆర్ఎస్‌కే దక్కుతుందన్నారు. నాలుగేళ్లలో నియోజకవర్గంలో ఎవరు చేయని అభివృద్ధి పనులు చేశానన్నారు.ప్రతి గ్రామంలో స్కూలు, రోడ్లు, మున్సిపాలిటీలలో రోడ్లు, డ్రయినేజీపనులు చేపట్టానన్నారు.అభివృద్ధి పనులు చేసినందున ప్రతి ఇంటికి వెళ్లి ఓటు అడిగే ధైర్యం వచ్చిందన్నారు. ప్రతి గ్రామములో ప్రతి ఇంటికి కెసిఆర్ పథకాలు అందినట్లు తెలిపారు. కెసిఆర్ పథకాలు అందని ఊరు, అందని గ్రామం లేదన్నారు.ాఅధికారం కోసం 100 అబద్దాలు చెప్పే వారికి ఓట్లు వేయొద్దని గుర్తు చేశారు.ఎమ్మెల్యే కార్యాలయం డోర్ లేని కార్యాలయంగా పనిచేస్తుందని, ఎప్పుడొచ్చినా ఎవరు వచ్చిన పనులు చేస్తున్నామన్నారు.రోడ్డు వెడల్పులో బిల్లులు కోల్పోయిన పేదలకు ఆరు నెలలలో ఇండ్లు కట్టించే బాధ్యత తనే తీసుకుంటానన్నారు. ఎన్నికల అప్పుడు కనిపించే ఉత్తమ్ కావాలా? ప్రజల మధ్యన ఉండే సైదన్న కావాలనా? ఆలోచించండి అని అన్నారు. నియోజకవర్గంలో ఎవరు చేయని అభివృద్ధి పనులు చేసినందును ప్రతి ఇంటికి వెళ్లి ఓటు అడిగే



హక్కు, ధైర్యం వచ్చిందన్నారు.నీళ్లు, రైతుబంధు, రైతు బీమా, కళ్యాణలక్ష్మీ షాది ముబారక్ వంటి ఎన్నో పథకాలు అమలు చేస్తున్నామన్నారు. అధికారం తప్ప ప్రజల అవసరాలు తెలియని నాయకులు ఎన్నికలలో ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. జాన్ పాడు లిఫ్టు,ముక్త్యాల కాలువ లైనింగ్ పనులు జరుగుతున్నాయన్నారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ పట్టణ,మండల అధ్యక్షులు కొనతం సత్యానారాయణరెడ్డి,అరిబండి సురేష్‌బాబు,మున్సిపల్ ఛైర్మెన్ చందమల్ల జయబాబు,ఎంపీపీ జ్యోతి, మార్కెట్ ఛైర్మెన్ శ్రీధర్ బాబు, డిసిసిబి డైరెక్టర్ అప్పిరెడ్డి, గ్రంథాలయ ఛైర్మెన్ గుర్రం మార్కండేయ,వైస్ ఎంపీపీ తాళ్లూరు లక్ష్మీనారాయణ, పట్టణ మండల ప్రధాన కార్యదర్శులు, చిత్త లురి సైదులు, యల్లబోయిన లింగయ్య,బిఆర్ఎస్ నాయకులు,చెన్న బోయిన సైదులు, వళ్ళంసెట్ల రమేష్‌బాబు, చిట్యాల శ్రీనివాస్, చంద్రయ్యగౌడ్, సైదిరెడ్డి, కొప్పు లక్ష్మీనారాయణ,మున్సిపల్ కౌన్సిలర్, మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విజయవంతమైన రైతుల పదేండ్ల పోరాటం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

ధాన్యం కొనుగోలు విషయంలో తూకం విషయంలో రైతులు గత పది సంవత్సరాలుగా చేస్తున్న పోరాటం నేయుడు విజయవంతమైందని ఆయకట్టు పరిరక్షణ కమిటీ కన్వీనర్ మేకల నాగేశ్వరరావు,ఎంపీపీ గూడెం శ్రీనివాస్, రైతు సంఘాల నాయకులు కె.సూర్యనారాయణ, దుగ్గి బ్రహ్మం అన్నారు.శనివారం రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనములో జరిగిన చర్చలు ఫలించాయన్నారు.తెలంగాణ మొత్తంలోనే హుజూర్‌నగర్ ప్రాంతంలో ధాన్యం బస్తాల లెక్క కొనుగోలు చేసే విధానం ఉందన్నారు.బస్తా ఒక్కంటికి 77 కేజీల తూకం వేసేవారు కాళీ బస్తాకు ఒక కేజీ తాలూ మట్టి ఇతర సమస్యల కింద మరో కేజీ తరుగు తీసేవారన్నారు.రైతుల పోరాటాల ఫలితంగా బస్తా కింద మాత్రమే తరుగు ఒక కేజీ తీయాలని నిర్ణయించినట్లు తెలిపారు.70 కేజీల బస్తా 69 కేజీల తూకం లెక్కన కడతారని తెలిపారు.ప్రస్తుతం వానాకాలం ప్రభుత్వ లెక్కల ప్రకారం ఒక లక్ష 18 982 ఎకరాలు వరి పంటసాగు అయిందని సాధారణంగా పంట దిగుబడి లెక్కిస్తే 29 లక్షలా 74 వేలా 55 క్వింటాళ్ల దిగుబడి వస్తుందన్నారు. దీనిని బస్తాల్లోకి లెక్కిస్తే 42 లక్షలా 49 వేలా 357 బస్తాల ధాన్యం అవుతుందన్నారు.ఇప్పటివరకు ఈ ప్రాంత రైతులు బస్తాకు ఒక కేజీ చొప్పున 42 లక్షలా 49 వేలా 3509 కిలోల ధాన్యం నష్టపోయారన్నారు.ఒక కిలో 30 రూపాయలు చొప్పున కారుకు రూ.12 కోట్ల కోట్లకు పైగా నష్టపోయారని, రెండు కార్లు కలిపి రూ.25 కోట్ల రూపాయలు నష్టం రైతులకు వాటిల్లేదన్నారు. రైస్ మిల్లర్లు ధాన్యం కొనుగోలు చేస్తున్న విధంగానే కమిషన్ దారులు కూడా ధాన్యం కొనుగోలు చేయాలన్నారు. సమస్య పరిష్కారానికి కృషి చేసిన ఏఐసీసీ మెంబర్ దొంగరి వెంకటేశ్వర్లుకు ప్రత్యేకత కృతజ్ఞతలు తెలిపారు.ఈ చర్చలలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పోలిశెట్టి నరసింహారావు, నాయకులు గజ్జి ప్రభాకర్‌రావు, గెల్లి అప్పారావు, రైతు సంఘాల నాయకులు కంబాల శ్రీనివాస్, గుండు వెంకటేశ్వర్లు, ఎడ్ల విజయ్, పిన్నపురెడ్డి వెంకటరెడ్డి, చక్రాల వీరారెడ్డి, జక్కుల రమేశ్, భిక్షం తదితరులు పాల్గొన్నారు.



దొడ్ల ఊషయ్య కుటుంబానికి..

సీపీఐ(ఎం) రూ.60 వేల ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

సీపీఐ(ఎం) చౌటుప్పల్ మున్సిపల్ కమిటీ సభ్యులు దొడ్ల ఊశయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో చనిపోయారు.అంకిరెడ్డి గూడెంలో పదవరోజు సందర్భంగా శనివారం ఉసంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో దొడ్ల ఉషయ్య కుటుంబానికి రూ.60వేల ఆర్థిక సాయం ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎర్రజెండా నీడలో తన నమ్మిన సిద్ధాంతం కోసం అహర్నిశలు ప్రజల కోసం పనిచేశారన్నారు.దొడ్ల ఉషయ్య కుటుంబానికి ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దోనూరు నర్సిరెడ్డి,చౌటుప్పల్ పట్టణ కార్యదర్శి బండారు నరసింహ,జిల్లా కమిటీ సభ్యులు బూరుగు



కృష్ణారెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్ ,సిపిఎం కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ గోపనగొని లక్ష్మణ్ గౌడ్, సీనియర్ నాయకులు గోశిక స్వామి,బత్తుల లక్ష్మయ్యగౌడ్,బత్తుల దాసు,బావండ్లపల్లి స్వామి,గోశిక కరుణాకర్,ఉష్కాగుల రమేష్ గౌడ్, గంగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,భీమనగోని బాలరాజు, మహిళా సంఘం అధ్యక్షురాలు అవ్వారు రామేశ్వరి, బత్తుల జయమ్మ,దోనూరు నిర్మలమ్మ,దొడ్ల ఉసయ్య కుటుంబ సభ్యులు దొడ్ల అండాలు,రమేష్,రాధిక పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలుకేంద్రాన్ని ప్రారంభించాలి

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

సూర్యాపేట మండలం రామచంద్రపురం గ్రామంలో కొనుగోలు కేంద్రం పీఏసీఎస్ సెంటర్‌ను వెంటనే ప్రారంభించాలని ఆ గ్రామ రైతులు కోరారు.శనివారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని డీసీఓ నాగేశ్వర్‌రావుకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఆరుకాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రం లేక నష్టపోతున్నామన్నారు.గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం లేక రోడ్లపై రాశులుగా గుట్టలుగా పోశామని,వాటిని వాహనాల రాకపోకలకు కోతుల తో వాడిని కాపాడేందుకు రైతు నానా కష్టాలు పడుతున్నామన్నారు.అధికారులు స్పందించి ధాన్యం



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలని కోరారు.ఈ కార్యక్రమంలో చింతల అంజయ్య, బొడ్డు మల్లయ్య, మారం చంద్రారెడ్డి, జలగం వెంకటేశ్వర్లు, గుండగాని లింగయ్య, బండి కరుణాకర్ రెడ్డి, మండల్‌రెడ్డి వెంకట్‌రెడ్డి, చెరుకు సత్యం, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువకుడు మృతి

నవతెలంగాణ-మిర్యాలగూడ



చికిత్స పొందుతున్న యువకుడు పరిస్థితి విషమించి శుక్రవారం రాత్రి మృతి చెందాడు.పట్టణంలోని సీతారాంపురం చెందిన గంజి రాజేష్(22) అతని స్నేహితుడు ద్విచక్ర వాహనంపై నార్కట్‌పల్లి-అద్దంకి బైపాస్ రోడ్డుపై దసరా పండుగ రోజున 23వ తేదీన వెళుతుండగా ప్రమాదవశాత్తు డివైడర్ను ఢీకొట్టారు. దీంతో అతని స్నేహితుడు శివ అక్కడికక్కడే మృతిచెందాడు. తీవ్రగాలైన రాజేష్‌ను హైదరాబాదులోని నిమ్స్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతిచెందారు.శనివారం మృతదేహాన్ని మిర్యాలగూడకు తరలించారు.మృతదేహాన్ని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి సందర్శించి కుటుంబసభ్యులను పరామర్శించారు.రాజేష్ పట్టణంలో యువకులకు సుపరిచితులు కావడంతో ఆయా వార్డులలోని యువకులు చివరి చూపు చూసేందుకు పెద్దఎత్తున తరలివచ్చారు.

ఒలంపియాడ్ పరీక్షల్లో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఒలంపియాడ్ పరీక్షల్లో శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చారు.క్యాట్ లెవల్ 1 లో మ్యాస్ లో 38 మంది ఫిజిక్స్ కిలో 32 మంది కెమిస్ట్రీలో 45 మంది ప్రతిభ కనబరిచినట్టు ప్రిన్సిపాల్ సూజిత తెలిపారు. శనివారం ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాలలో ఆమెతో పాటు డీజీఎం సుధాకర్,



కోఆర్డినేటర్ సృజన్ రాథోడ్, వైస్ ప్రిన్సిపాల్ ఉపేందర్, డీన్ సత్యనారాయణ, సీ బ్యాచ్ ఇన్‌చార్జి వీరయ్యలు అభినందించారు.

ఐడియల్ కంపెనీలో ప్రమాదం

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల పట్టణ శివారు, భువనగిరి రోడ్డులో గల ఐడియల్ ఎక్స్ ప్లోజీవ్స్ కంపెనీలో శనివారం ప్రమాదం



చోటు చేసుకున్నట్లు తెలిసింది. యాసిడ్ ట్యాంక్ లీకేజీ కావడంతో ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో ఎవరికి ఎలాంటి హాని జరగలేదని యాజమాన్యం చెప్తోంది. దట్టంగా పొగలు కమ్ముకోవడంతో వాహనదారులు ,శివారు ప్రాంత ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఇంకా పూర్తి వివరాలు తెలియవలసి ఉంది.

అంతర కళాశాలల కబడ్డీ విజేతగా ఎన్జీ కళాశాల విద్యార్థులు

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో శుక్ర, శనివారం నిర్వహించిన అంతర కళాశాలల కబడ్డీ పోటీలలో నాగార్జున ప్రభుత్వ కళాశాల విద్యార్థులు పురుషుల విభాగం లో ప్రథమ స్థానం సాధించి విజేత గా నిలిచారు. మహిళల విభాగం%శీ% లో ద్వితీయ స్థానం సాధించడం జరిగింది. అదేవిధంగా కళాశాలకు చెందిన విద్యార్థులు కే. కొటేష్ బి.ఏ తృతీయ సంవత్సరం, సి హెచ్. రవితేజ బి ఏ తృతీయ సంవత్సరం, అదేవిధంగా మహిళల విభాగంలో కే. అంజలి బి.యస్ సి తృతీయ సంవత్సరం, ఆర్. అనూష బి.ఏ తృతీయ సంవత్సరం, సి హెచ్. అఖిల లు సౌత్ జోన్ అంతర విశ్వవిద్యాలయాల కబడ్డీ పోటీలకు ఎంపిక కావడం జరిగింది. ఈ క్రీడాకారుల ను కళాశాల ప్రిన్సిపాల్ డా.ఉపేందర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఫిజికల్ డైరెక్టర్ కడారి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



పిడమర్తి రవికి కాంగ్రెస్ టికెట్ కేటాయించాలి

నవతెలంగాణ-తుంగతుర్తి

కాంగ్రెస్ తుంగతుర్తి ఎమ్మెల్యేటికెట్‌ను తెలంగాణ విద్యార్థి ఉద్యమానికి నాయకత్వం వహించిన డాక్టర్ పిడమర్తి రవికి కేటాయించాలని ఓయూ జేఏసీ చైర్మెన్ మిట్టగడుపుల రమేష్ కోరారు. శనివారం నియోజకవర్గకేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం నుండి అంబేద్కర్‌చౌరస్తా వరకు రవికి టికెట్ కేటాయించాలని పెద్దఎత్తున నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించి మాట్లాడారు.ఈ మేరకు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం ఓయూజేఏసీని స్థాపించి 182కుపైగా కేసులలో నెలలకొద్ది జైలు జీవితం గడిపి,రాష్ట్ర సాధనలో అలుపెరుగని పోరాటం చేసిన, గొప్ప నాయకులు అని అన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత ఎస్సీ కార్పొరేషన్ చైర్మెన్‌గా రాష్ట్రానికి ఎనలేని సేవలు చేసి, రాష్ట్ర బహుజన గొంతుకగా ఎన్నో సమస్యలపై పోరాటం చేశారన్నారు.ఆయనకు టికెట్ కేటాయిస్తే మాదిగ సామాజిక వర్గం 60 వేల ఓట్లు కలిసొచ్చే అంశమన్నారు.ఈ కార్యక్రమంలో పేరాల ప్రవీణ్, తడకమల్ల వెంకన్న, చింతకుంట్ల వెంకన్న, చింతకుంట్ల సైదులు, ఇమ్మడి సుధాకర్ పాల్గొన్నారు.



పొంచి ఉన్న పెను ప్రమాదం

- పట్టించుకోని రవాణా శాఖ అధికారులు

నవతెలంగాణ-చివ్వెంల

పాఠశాలకు వెళ్లిన పిల్లలు క్షేమంగా తిరిగి వచ్చేవరకు ప్రాణం అరచేతిలో పెట్టుకొని ఎదురుచూసే తల్లిదండ్రులకు (ఫిట్ నెస్) లేని బస్సుల ప్రయాణం ఆందోళన కలిగి స్తుంది.ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యం, రవాణా శాఖ అధికారుల పర్యవేక్షణ లోపంతో బస్సు ప్రమాదాల బారిన పడితే పిల్లల పరిస్థితి ఏమిటని విద్యార్థుల తల్లి దండ్రులను ఆవేదనకు గురి చేస్తున్నాయి. సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన ఓ ప్రైవేట్ పాఠశాలకు చెందిన బస్సుకు వెనకాల అద్దం లేదు. లైట్‌లు కూడా సరిగా లేవని పిల్లల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.. పిల్లలను పాఠశాలకు పంపాలంటేనే ప్రాణం గుప్పిట్లో పెట్టుకుని పంపిస్తున్నామని అంటున్నారు.బస్సు వెళుతున్నప్పుడు ప్రమాదవశాత్తు ఆ అద్దం నుంచి పిల్లలు బయటపడితే బాధ్యులు ఎవరని పిల్లల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. పాఠశాల యాజమాన్యానికి డ్రైవర్ కు చెప్పినప్పటికీ పట్టించుకోవడంలేదని ఆరోపిస్తున్నారు. రవాణా శాఖ అధికారులు ప్రమాదాలు జరిగినప్పుడు హడావిడి చేయకుండా, పూర్తి ఫిట్‌నెస్ ఉన్న పాఠశాల బస్సులను మాత్రమే రోడ్డుమీద ప్రయాణం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, పిల్లల తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల నాయకులు కోరుతున్నారు.



చెక్ పవర్ తొలగించిన సర్పంచ్‌పై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-తుంగతుర్తి

కేశవపురం గ్రామానికి ఉపసర్పంచ్‌గా ఉన్న తనపై గ్రామ సర్పంచ్ మిరియాల అనిత జనార్దన్ అధికారులకు తప్పుడు సమాచారం ఇచ్చి తన చెక్ పవర్‌ను రద్దు చేయించారని ఆ గ్రామ ఉపసర్పంచ్ తూము లింగయ్య ఆరోపించారు.శనివారం మండలకేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.నాలుగేండ్లుగా గ్రామ సర్పంచ్ మిర్యాల అనిత జనార్దన్, తనకు ఇద్దరికీ కలిపి చెక్ పవర్ ఉండడం చేత నిధులు దుర్వినియోగం కాకుండా చూశానని తెలిపారు.నెల కింద తనకు తెలియకుండా సర్పంచ్ అధికారులతో కుమ్మక్కై తన చెక్‌పవర్‌ను తొలగించారని,ఇదేంటని ప్రశ్నిస్తే నీ ఇష్టం వచ్చిన వారి దగ్గర చెప్పుకో పో అంటూ బెదిరిస్తున్నారని ఆరోపించారు. కేశవాపురం నుంచి బోడబండ, రాజానాయక్‌తండాలకు వెళ్లే రహదారి మొత్తం గుంతలమయంగా మారి రైతులకు ఇబ్బందిగా మారడంతో పాటు సర్పంచ్ అక్రమంగా రెండెకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుని దున్నడంతో రైతులకు రహదారి గుండా వెళ్లకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు.అధికారులు వెంటనే స్పందించి తనకు చెక్‌పవర్‌ను కొనసాగించాలని కోరారు.

సంక్షేమ పథకాలు అమలుకు బీఆర్ఎస్‌ను గెలిపించాలి

- ప్రచారంలో నల్లమోతు భాస్కర్‌రావు

నవతెలంగాణ-మిర్యాలగూడ



సంక్షేమపథకాలు అమలు కావాలంటే మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గెలిపించాలని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు పిలుపునిచ్చారు.శనివారం మండలంలోని వెంకటాద్రిపాలెం, జప్తి వీరప్పగూడెం, బక్కునాయక్‌తండా, అన్నారం తో పాటు వివిధ గ్రామాలలో ప్రగతియాత్ర ద్వారా ప్రచారం నిర్వహించారు.వెంకటాద్రిపాలెంలో రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు గడుగోజు ఏడుకొండలు ఆధ్వర్యంలో 1000 కిలోలతో తయారు చేయించిన గజమాలను భాస్కర్‌రావుకు వేసి సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం విశేష కృషి చేస్తుందన్నారు.అన్ని గ్రామాలలో రోడ్లు,డ్రయినేజీ, వీధిదీపాలు ఏర్పాటు చేసి అన్ని రంగాలలో అభివృద్ధి చేశామన్నారు.అన్ని వర్గాల సంక్షేమం కేసీఆర్‌తోనే సాధ్యమవుతుందన్నారు.మరోసారి బీఆర్ఎస్‌కు ఓటేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూకల సరళ హనుమంతరెడ్డి, రైతుబంధు జిల్లా అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ మాజీ చైర్మెన్ చిట్టిబాబు నాయక్, మాజీ ఎంపీపీ పేలప్రోలు తిరుపతమ్మ సర్పంచ్ బారెడ్డి అశోక్‌రెడ్డి, శ్రీలత, ఎంపీటీసీలు ఆకుమర్తి గణేష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రచారం

నవతెలంగాణ-చిలుకూరు

కాంగ్రెస్ ఆధ్వర్యంలో మండలంలోని బేతవోలు గ్రామంలో శనివారం ప్రచారాన్ని ముమ్మరంగా కొనసాగించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పలువురు నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 400 రూపాయలకే గ్యాస్ సిలిండర్,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతుబంధు, వికలాంగుల వితంతు పింఛన్లు యథావిధిగా కొనసాగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు వట్టికూటి నాగయ్య బజ్జూరి రవీందర్‌రెడ్డి ముసుకుల వీరారెడ్డి రెమిడీయాల ఆనందరావు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



సోషల్ మీడియా కన్వీనర్‌గా నాగరాజు

నవతెలంగాణ-మోతె

నియోజకవర్గ తెలంగాణ కల్లుగీత కార్మికసంఘం సోషల్ మీడియా కన్వీనర్‌గా మండలపరిధిలోని సిరికొండ గ్రామానికి చెందిన గుణగంటి నాగరాజు నియమించబడ్డారు. శనివారం కోదాడ పట్టణంలో ఆ సంఘం నియోజకవర్గస్థాయి సమావేశంలో జిల్లా అధ్యక్షులు వెలుగురు గోవింద్, కార్యదర్శి మద్ది అంజిబాబు, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ తండు రమేష్‌గౌడ్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఆయన్ను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ సంఘం బలోపేతాని కృషి చేస్తానన్నారు.తన ఎన్నికకుల సహకరించిన గౌడ పెద్దలకు, పలు మండలాల అధ్యక్షులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు ఉయ్యాల కృష్ణగౌడ్,రాష్ట్ర కమిటీ సభ్యులు అబ్బకాని భిక్షంగౌడ్, గునగంటి కృష్ణగౌడ్,జిల్లా కమిటీ సభ్యులు బోడపట్ల జయమ్మగౌడ్, నోముల వెంకన్నగౌడ్,బట్టిపల్లి నాగమల్లయ్యగౌడ్, అబ్బగాని కాశయ్యగౌడ్, కారింగుల సైదులుగౌడ్, రామకృష్ణగౌడ్, వెంకటేశ్వర్లుగౌడ్, మట్టపల్లి సిద్దయ్యగౌడ్,రమేష్ గౌడ్ పాల్గొన్నారు.

మహాసభను విజయవంతం చేయండి

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మేడి కృష్ణమాదిగ డిమాండ్ చేశారు.ఈ నెల 11న నిర్వహించనున్న మాదిగల విశ్వరూప మాదిగ మహాసభ విజయవంతం కోసం కరపత్రాన్ని విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో జలగం భిక్షం, బోలెపాక మల్లయ్య, బొల్లె పాక నాగయ్య ,ఎడవెల్లి వెంకన్న,సైదులు, ఎడవెల్లి నాగరాజు , బోలెపాక మహేష్,మధు, సూరి, జలగం మురళీ మాదిగ ఎడవెల్లి కార్తిక, జలగం మనోజ్, జలగం పవన్, బొల్లె పాక వెంకమ్మ, కడంగిముత్తమ్మ, ఎడవెల్లి లచ్చమ్మ పాల్గొన్నారు.

టీపీసీసీ క్యాంపెయినింగ్ కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్‌గా కేఎల్ఎన్ ప్రసాద్

నవతెలంగాణ-కోదాడరూరల్

టీపీసీసీ క్యాంపెయినింగ్ కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్‌గా పట్టణానికి చెందిన తెలంగాణ మున్సిపల్ కౌన్సిలర్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, కౌండిన్య గౌడ సంఘం వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు, నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, ప్రముఖ న్యాయవాది కేఎల్ఎన్ ప్రసాద్ నియామకం అయ్యారు.శనివారం రాష్ట్ర కోఆర్డినేటర్ గా నియమిస్తూ ఆ కమిటీ రాష్ట్ర చైర్మెన్ మధుయాష్కి గౌడ్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. కాగా పట్టణంలో ఎంపీ ఉత్తమ్ కుమార్‌రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా కేఎల్ఎన్ ప్రసాద్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి, మాజీ ఎమ్మెల్యే పద్మావతికి, మధు యాష్కీగౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.కేఎల్ఎన్ ప్రసాద్ నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు, మాజీ డిసిసిబి చైర్మెన్ ముత్తవరపు పాండురంగారావు, టీ. పి సి సి చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి,పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు మైనార్టీ నాయకులు షేక్. బషీర్ తదితరులు పాల్గొన్నారు.



ఇంటర్మీడియట్ అడ్మిషన్లకు గడువు పెంపు

నవతెలంగాణ-తిరుమలగిరి

తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ ప్రవేశాలకు గడువు 10-11-2023 వరకు పెంచడం జరిగినది. ఈ మేరకు శ్రీ రాఘవేంద్ర జనరల్ మరియు ఒకేషనల్ జూనియర్ కళాశాలలో అర్హులైన ఎస్సీ,ఎస్టీ,బీసీ మరియు మైనారిటీ విద్యార్థులకు రెండు సంవత్సరాల కాల వ్యవధి గల జనరల్ ఎంపీసీ, బైపీసీ, సీఈసీ,హెచ్ఈసీ ఇ.మీ/తె.మీ.,ఒకేషనల్ ఎంపిహెచ్‌డబ్ల్యూఎఫ్ నర్స్ ట్రైనింగ్,ఎలక్ట్రికల్ టెక్నీషియన్,మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ కోర్సు లలో పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఉచిత విద్య సౌకర్యం ఇస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ నెల్లుట్ల రాజు, కరస్పాండెంట్ తీగుళ్ల శ్రీనివాస్ తెలిపారు. అర్హులైన విద్యార్థులు నవంబర్ 10వ తేది వరకు ప్రవేశాలు పొందవచ్చున్నారు.అడ్మిషన్ల కొరకై సెల్: 6303492400, 93982 97769,91 93984 25437 సంప్రదించాలన్నారు.



రోడ్డు వెడల్పు కార్యక్రమంలో అక్రమాలను అరికట్టాలి

నవతెలంగాణ-నేరేడుచర్ల

నేరేడుచర్లలోని జాన్‌పాడు రోడ్డు వెడల్పు కార్యక్రమంలో జరుగుతున్న అవినీతికి అడ్డుకట్ట వేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ధూళిపాళ ధనుంజయనాయుడు శనివారం విజ్ఞప్తి చేశారు.జాన్ పహాడ్ రోడ్డు సెంటర్ నుంచి అటు 33 ఫీట్లు ఇటు33 ఫీట్లు మేర రోడ్డు వెడల్పు చేయాలని మునిసిపల్ పాలకవర్గంతో పాటు స్థానిక ఎమ్మెల్యే సూచన మేరకు అన్ని రాజకీయ పార్టీలు, అన్ని వ్యాపార వర్గాల వారు సమ్మతించినారని, కానీ కొంతమేరకు అదేవిధంగా నిర్మాణం జరిగినప్పటికీ బంగారం కొట్లకు వెళ్ళే రోడ్డులో ఒకపక్క 33 ఫీట్లు తీసి మరో పక్క కేవలం 29 ఫీట్లు మాత్రమే తీశారని ఇది ఎంతవరకు సమంజసమన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐఎంఎల్ హుజూర్‌నగర్ నియోజకవర్గ కన్వీనర్ వాస పల్లయ్య, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను, తెలుగుదేశం నాయకులు ఉప్పతల నర్సింహారావు, మరియమ్మ మట్టమ్మ పాల్గొన్నారు.

మాదిగ ఉపకులాల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలి.

నవతెలంగాణ-చింతలపాలెం

ఈనెల11న హైదరాబాద్‌లో నిర్వహించనున్న మాదిగ ఉప కులాల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీహుజూర్‌నగర్ ఇన్‌చార్జి కొండపల్లి ఆంజనేయులు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తలకు సమావేశం నిర్వహించారు.అనంతరం మండల కన్వీనర్ గా బొరబోతుల సురేష్, కో కన్వీనర్ గా అమరారపు నాగేశ్వరావులను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ హుజూర్నగర్ నియోజకవర్గ కో ఇంచార్జ్ బచ్చలికూరి ప్రసాద్, జిల్లా నాయకులు చింతిరాల బాలచంద్ర, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పెదపంగు శ్రీను, వీహెచ్‌పీఎస్ నాయకులు చిలక నాగేశ్వరరావు, గరిడేపల్లి కన్వీనర్ ఒగ్గు విశాఖ, మేళ్లచెరువు మండల అధ్యక్షులు బండారు వీరబాబు, చింతలపాలెం ఎమ్మార్పీఎస్ కోఆర్డినేటర్ రుద్రపంగు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ స్వీపర్స్ వేతనాలు చెల్లించాలి

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

ఆర్టీసీ బస్‌స్టేషన్‌లో పరిశుభ్రతగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తున్న కార్మికులకు వేతనాలు వెంటనే చెల్లించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు యం. రాంబాబు డిమాండ్ చేశారు.శనివారం సమస్యలపై వినతిపత్రాన్ని డిపో మేనేజర్ కార్యాలయంలో అందజేసి మాట్లాడారు.కొత్త బస్‌స్టేషన్,హైటెక్ బస్‌స్టేషన్‌లలో పని చేస్తున్న వీరికి సకాలంలో వేతనాలు చెల్లించడం లేదన్నారు.ధరల పెరుగుదలకు అనుగుణంగా వేతనాలు లేవన్నారు.తెలంగాణ రాష్ట్రప్రభుత్వ కనీస వేతన చట్టాని సవరించని కార్మికులు ఉద్యోగులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్ర పండుగ దసరా పండుగ కూడా వేతనాలు చెల్లించని కారణంగా తెలంగాణ కార్మికులు పండుగ పూట పస్తులు ఉండాలిసిన పరిస్థితి ఏర్పడిందన్నారు.ఆర్టీసీ యాజమాన్యం వెంటనే స్పందించి వేతన బకాయిలు,ప్రతినెలా వేతనాలు కార్మికులకు చెల్లించే



విధంగా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పట్నం జిల్లా కార్యదర్శి జె.నర్సింహారావు పాల్గొన్నారు.

బీఎస్పీ నై.. బీఆర్ఎస్ జై అన్న గాంధీనగర్‌వాసులు

నవతెలంగాణ-సూర్యాపేట

సాధారణ ఎన్నికల పోలింగ్ సమీపిస్తున్న వేళ సూర్యాపేట నియోజకవర్గంలో బీఆర్ఎస్ దూకుడు కొనసాగుతుంది. ఈ నేపథ్యంలో శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో పలు పార్టీలకు చెందిన వారు బి.ఆర్.యస్ లో చేరారు. తాజాగా బీఎస్పీ కి నై అంటూ పట్టణం లోని గాంధీనగర్ , బాషానాయక్ తండా కు చెందిన నేతలు, కార్యకర్తలు మంత్రి జగదీష్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు. చేరిన



వారిలో పురాణపు యాదగిరి, అంజయ్య ప్రసాద్, రామకృష్ణ, చిన్నరాములు, చిన గురుస్వామి, సాయి కుమార్ తో పాటు 54 మంది బిజెపి, కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్ లో చేరారు.13 వ వార్డ్ అధ్యక్షుడు రఫీ, జానయ్య, జనార్దన్ ఆధ్వర్యం లో చేరికలు జరిగాయి. అదేవిధంగా చివ్వెంల మండలం వట్టి ఖమ్మం పహడ్ లో రౌతు నర్సింహ రావు ఆధ్వర్యం లో 58 మంది కాంగ్రెస్, బిజెపి లకు చెందిన యాదవ సోదరులు, ఇతర పార్టీల కార్యకర్తలు మంత్రి సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు. అభివృద్ధి కి మద్దతుగా పార్టీ లో చేరిన వారందరికీ గులాబీ కండువాకప్పి మంత్రి సాదరస్వాగతం పలికారు.

ఎక్సైజ్ దాడుల్లో లిక్కర్ బాటిళ్ల నాటు సారా స్వాధీనం

- ఏడు కేసులు నమోదు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

హుజూర్నగర్ ఎక్సైజ్ శాఖ డీటీఎఫ్ సూర్యాపేట ఎన్‌ఫోర్స్‌మెంట్ నల్లగొండ నిర్వహించిన దాడుల్లో సారా సరఫరా చేస్తున్నా వ్యక్తులను అరెస్టు చేసి ఏడుగురిపై కేసు నమోదు చేసినట్లు హుజూర్‌నగర్ ఎక్సైజ్ సీఐ నాగార్జునరెడ్డి తెలిపారు.దాడుల్లో 60 బీర్లు 147 లిక్కర్ బాటిల్ స్వాధీనం చేసుకున్నామన్నారు.అదే విధంగా రెండు బైకులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. చౌటపల్లి గ్రామానికి చెందిన కాసాని అరవింద్ సారా తరలిస్తుండగా సారా స్వాధీనం చేసుకొని హీరో గ్లామర్ బైక్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. బుధవారం చెందిన గుగులో చిన్న మేళ్లచెరువు నుండి లిక్కర్ తరలిస్తుండగా 120 లిక్కర్ బాటిల్ స్వాధీనం చేసుకొని వాహనాన్ని సీజ్ చేశామన్నారు.కొత్త తండాలో 800 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసినట్టు తెలిపారు ఈ దాడుల్లో ఎస్సైలు వెంకన్న దివ్య జగన్మోహన్‌రెడ్డి, సిబ్బంది నాగయ్య, రవి, నాగరాజు, ధనుంజయ,నాగమణి తదితరులు పాల్గొన్నారు.

కేబినెట్ మంత్రులను వెంటనే అరెస్టు చేయాలి

నవతెలంగాణ-సూర్యాపేట

ముఖ్యమంత్రి కేసీఆర్ కాళేశ్వరం ముసుగులో అవినీతికి పాల్పడ్డారని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నిపుణుల కమిటీ ఇచ్చిన రిపోర్టుతో ప్రాజెక్ట్ నిర్మాణ డొల్లతనం బయటపడిందని తక్షణమే సీఎంతో పాటు మంత్రులపై క్రిమినల్ కేసులు పెట్టి అరెస్టు చేయాలని తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మార్జున్ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.తెలంగాణ జన సమితి మొదటి నుండి కాళేశ్వరం ప్రాజెక్ట్ డీపీఆర్ డిజైన్లు ప్రజల ముందుంచాలని కోరినా ప్రభుత్వం రహస్యంగా వ్యవహరిస్తూ కాళేశ్వరం పేరుతో పెద్ద కుంభకోణానికి పాల్పడిందని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ - వైఫల్యం -వాస్తవాలపై ఇంజనీర్లతో ఈనెల 11న సూర్యాపేటలో సెమినార్ ఉంటుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు గట్ల రమాశంకర్,యువజన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు నారబోయిన కిరణ్‌కుమార్, పట్టణ అధ్యక్షులు బంధన్‌నాయక్, ఆత్మకూరు మండల కోఆర్డినేటర్ శ్రీనివాస్, యువజన సమితి నాయకులు కృష్ణ, యాకూబ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

సంస్కృతీ,సంప్రదాయాలను భావితరాలకు అందించాలి

నవతెలంగాణ-తుంగతుర్తి

భారతదేశం విభిన్న సంస్కృతులకు నిలయమని,మన సంస్కృతి సాంప్రదాయాలను భావి తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని మండల కేంద్రంలోని మేరీ మదర్ పాఠశాల ప్రిన్సిపాల్ మేరి విజ్జి అన్నారు. శనివారం పాఠశాలలో నిర్వహించిన ఆర్ట్స్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ఈ మేరకు ప్రస్తుత కాలంలో విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని తెలిపారు. విద్యార్థుల వేషధారణలు అలరించి పలువురిని ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో మేనేజర్ అలేసియా, సిస్టర్ హెలెన్, సిస్టర్ జ్యోతి, సిస్టర్ మరియమ్మ ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు ఓటేస్తే కరువుకు స్వాగతం పలికినట్టే :మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

రాష్ట్రంలోని సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా బీఆర్ఎస్ పనిచేస్తున్నదని, సీఎం కేసీఆర్ పాలనలో కార్మికులు, కర్షకులు, చేతివృత్తుల వారి జీవితాల్లో వెలుగులు నిండాయని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి , బీఆర్ఎస్ అభ్యర్థి గుంటకండ్ల జగదీశ రెడ్డి అన్నారు. శనివారం స్థానిక సుమంగళి ఫంక్షన్ హాల్లో రాత్రి జరిగిన నియోజకవర్గ స్థాయి బీఆర్టీయూతో పాటు దాని అనుబంధ సంఘాల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు.అబద్ధాల కాంగ్రెస్‌కు ఓటేస్తే కరువుకుస్వాగతంపలికినట్టేనన్నారు.పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో కార్మికులకు బీమా సౌకర్యంతో పాటు ఇతర సంక్షేమ పథకాలన్నీ వర్తించేలా కృషిచేశామన్నారు. అతి తక్కువ కాలంలో అని రంగాల్లో అభివృద్ధి సాధించడం తో పాటు కార్మికులను సైతం కంటికి రెప్పలా కాపాడుకుంటూ వారి ఆత్మ గౌరవాన్ని మరింత పెంచుతున్నామన్నారు. బీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్న జగదీశ్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు..ఈ కార్యక్రమంలో ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబుగౌడ్, కార్మిక సంఘం నాయకులు బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై వెంకటేశ్వర్లు, చిలువేరు ప్రభాకర్, వెంపటి గురుజీ, పెద్దగట్టు చైర్మెన్ కోడి సైదులు యాదవ్, శివశంకర్, శివరాం తదితరులు పాల్గొన్నారు.





స్టడీ సెంటర్‌కు పుస్తకాలను అందజేసిన ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

జిల్లా పరిషత్ ఆధ్వర్యంలో మహిళా ప్రాంగణ ప్రాంతంలో నిర్వహించబడుతున్న స్టడీ సెంటర్ లోని లైబ్రరీకి శనివారం ఎమ్మెల్సీ నర్సిరెడ్డి 64 పుస్తకాలను అందజేశారు.భారత రాజ్యాంగం,భారత స్వతంత్ర పోరాట చరిత్ర, సేపియన్స్ మానవజాతి పరిణామ క్రమం,సైన్స్ వెలుగులు,భారత దర్శనం, వేమన పద్యాలు, శాసనసభలో ప్రముఖుల ప్రసంగాలు, నోబెల్ సైంటిస్టులు, ఖగోళ శాస్త్రం వినోదం విజ్ఞానం, పెట్టుబడి గ్రంథము 3 సంపుటాలు తదితర ప్రముఖమైన పుస్తకాలను అందజేశారు.

సైన్స్ ఎగ్జిబిషన్ విజయవంతం

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

జిల్లా కేంద్రంలోని తెలంగాణ గిరిజనగురుకుల సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాల నందు శనివారం సెంటర్ ఫర్ సెల్యూలార్ మాలిక్యూలర్ బయోలజీ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు విజయవంతం గా నిర్వహించడం జరిగింది కళాశాల ప్రిన్సిపాల్ సుక్క సునీల అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు జెనెటిక్ హెల్త్ పై, మేనరికం పెళ్లిళ్ళ చేసుకున్నవారికి పిల్లలకు వంశపారం పర్య లక్షణాలు రాకుండా తీసుకువలసిన జాగ్రత్తలు, సలహాలు గురుంచి అవగాహన కల్పించడం, రెండు రోజులపాటు మొబైల్‌సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమం నిర్వహించడంతో పాటు విజయవంతం చేయడం అభినందనీ యమన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్‌సీటీ కె.లక్ష్మయ్య, వైస్‌ప్రిన్సిపాల్ అనిత,ఎన్.రేణుక, ఎండి.నస్రీన్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కాలేజీకి ఫ్యాన్ల బహూకరణ

నవతెలంగాణ-నేరేడుచర్ల

నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలకు క్రాంతినికేతన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శనివారం నాడు నాలుగు సీలింగ్ ఫ్యానును అధ్యక్షుడు సుంకర క్రాంతి కుమార్ అందజేశారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్ పుస్తకాలు అందించిన క్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మీటింగ్ హాల్లో ఫ్యాన్లు లేకపోవడం వల్ల అసౌకర్యంగా ఉందని సహకరించాలని కోరడంతో కళాశాలకు అందించినట్లు తెలిపారు . కళాశాల పూర్వ అధ్యాపకులు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ముడుంబై రామాను జాచార్యులు మరణించిన సందర్భంగా ఆయనకు నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మయ్య, అధ్యాపక బృందం, కొప్పు రామకృష్ణ గౌడ్, జీలకర భాస్కర్, కాసాని నాగరాజు , నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన రెడ్లకుంట సర్పంచ్, వైస్‌ఎంపీపీ

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు నివాసంలో ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో మండల పరిధిలోని రెడ్లకుంట గ్రామ సర్పంచ్ సాధినేని లీలా అప్పారావు, వైస్ ఎంపీపీ మల్లెలరాణి బ్రహ్మయ్య శనివారం కాంగ్రెస్‌లో చేరారు.అదేవిధంగా గ్రామానికి చెందిన మల్లెల పుల్లయ్య కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారిని ఎంపీ ఉత్తమ్‌కుమార్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. శుక్రవారం మండల పరిధిలోని రెడ్లకుంట గ్రామంలో ఎమ్మెల్యే ఎమ్మెల్యే



అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ బీఆర్ఎస్ ప్రచారం నిర్వహించారు. కానీ సర్పంచ్, వైస్ ఎంపీపీ,ఇతర బీఆర్ఎస్ నాయకులు కనిపించకపోవడం అంతలోనే వారు మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు నివాసంలో దిగిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ కావడం పెద్ద చర్చ జరిగింది.దీంతో రెడ్లకుంట గ్రామంలో ముఖ్యనేతలు మొత్తం కాంగ్రెస్‌లో ఒక్కసారిగా చేరడం నియోజకవర్గంలో చర్చనీయాంశంగా మారింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాకు చేరుకున్న వ్యయ పరిశీలకుడు సంతోష్ కుమార్

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

కేంద్ర ఎన్నికల సంఘం నియమించిన ఎన్నికల వ్యయ పరిశీలకులు సంతోష్ కుమార్ శనివారం రాత్రి జిల్లాకు చేరుకున్నారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆర్.వి. కర్ణన్,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ లు పుష్పగుచ్చాలు అందజేసి ఘన స్వాగతం పలికారు. 93-నల్లగొండ అసెంబ్లీ నియోజకవర్గం, 95-నకిరేకల్ నియోజకవర్గాలకు వ్యయ పరిశీలకుడిగా కేంద్ర ఎన్నికల సంఘం సంతోష్ కుమార్ ను నియమించారు.ఎన్నికల వ్యయ పరిశీలకులు సంతోష్ కుమార్ 8712180652 మొబైల్ నంబర్‌లో అందు బాటు లో ఉంటారు.

నల్లగొండ ఆర్ఓ కార్యాలయం సందర్శించిన...

ఎన్నికల వ్యయ పరిశీలకులు సంతోష్ కుమార్ శనివారం జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ తో కలిసి నల్లగొండ ఆర్. ఓ కార్యాలయం సందర్శించారు.ఆర్. ఓ కార్యాలయం లో సీసీ కెమెరా, వెబ్ కాస్టింగ్, ఎక్స్పెండిచర్, నామినేషన్ ప్రక్రియ విధానంను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ నియోజక వర్గ ఆర్ ఓ రవి, డిఎస్పి శ్రీధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

శాసనసభ సాధారణ ఎన్నికలు జిల్లాలో ప్రశాంత వాతావరణం లో జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆర్వి. కర్ణన్ తెలిపారు.శనివారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్, కేంద్ర ఎన్నికల సంఘం నియమించిన ఎన్నికల వ్యయ పరిశీలకులు, ఎన్నికల వ్యయ కమిటీలు, లీడ్ బ్యాంక్ మేనేజర్,ఎక్సైజ్,ఇతర శాఖల తో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. భారత ఎన్నికల కమిషన్ నియమించిన 93-నల్లగొండ అసెంబ్లీ నియోజకవర్గం, 95-నకిరేకల్ నియోజకవర్గాలకు సంతోష్ కుమార్ (ఐఆర్ఎస్),86-దేవరకొండ, 93-మునుగోడు నియోజకవర్గాలకు వ్యయ పరిశీలకులు సతీష్ గురుమూర్తి (ఐ ఆర్ ఎస్),87-నాగార్జునసాగర్, 88-మిర్యాలగూడ నియోజకవర్గాలకు డి.ఎం. నిమ్జే (ఐ ఆర్ ఎస్) లు హాజరయ్యారు.ఎన్నికల జిల్లాలో ఎన్నికల ఖర్చుల నమోదు కోసం ఏర్పాటుచేసిన ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, స్టాటిక్ సర్వేలె న్సు బృందాలు, వీడియోసర్వైలెన్సు బృందాలు, వీడియో వ్యూయింగ్ బృందాలు, వాటి పనితీరు తదితర అంశాలను కలెక్టర్ ఎన్నికలపరిశీలకులకు వివరించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలపై, 1950 టోల్‌ఫ్రీ నంబర్, సీవి జిల్ యాప్ ద్వారా వచ్చే ఫిర్యాదులను కంట్రోల్‌రూమ్ ద్వారా క్షేత్రస్థాయి సిబ్బందికి ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తూ పరిష్కరిస్తున్నామని కలెక్టర్ ఎన్నికల వ్యయ పరిశీలకులకు వివరించారు. సోషల్ మీడియాలో వచ్చే ప్రకటనలపై కూడా పకడ్బందీగా టీం ఎప్పటికప్పుడు సమీక్షిస్తుందని తెలిపారు. క్షేత్రస్థాయిలో సెక్టార్ ఆఫీసర్లు, తహసీల్దార్లు, పోలీసులు ఎన్నికల ప్రవర్తన నియమాలు ఉల్లంఘనలపై నిఘా ఉంచి తగు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ జిల్లా తర్వాత నల్లగొండ జిల్లాలోనే అత్యధికంగా డబ్బులు, మద్యం ఇతర వస్తువులు పట్టుబడినట్లు పేర్కొన్నారు. సి విజిల్ యాప్ ద్వారా ఇప్పటివరకు 249 కేసులు రాగా అందులో ఎన్నికలకు సంబంధించిన వాల్ పోస్టర్లు గోడ రాతలు ఎన్నికల నియమావళి ఉల్లంఘన తదితర అంశాలకు సంబంధించిన 195 కేసులను పరిష్కరించినట్లు ఆయన తెలిపారు. ఎన్నికలకు సంబంధంలేని 54 కేసులను తిరస్కరణకు గురైనట్లు ఆయన తెలిపారు. సి విజిల్ పై గ్రామ గ్రామాన విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ బూత్ స్థాయిలో అన్ని వర్గాల ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు ఆయన వివరించారు.ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ అపూర్వరావు, ఎక్స్పెండిచర్ అబ్జర్వర్లు, ఐఆర్ఎస్ అధికారులు సంతోష్ కుమార్, సతీష్ గురుమూర్తి, డి.ఎం. నిమ్జే, నోడల్ ఆఫీసర్లు, వ్యయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

కమిషన్ల కోసమే ప్రాజెక్టులు కట్టారు

ఎంపీ కోమటిరెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



బిఆర్ఎస్ ప్రభుత్వం కమిషన్ల కోసమే ఆదరాబాదరాగా ప్రాజెక్టులు కట్టింది. ఆ ప్రాజెక్టులన్ని కృంగిపోతున్నాయి. ఈ విషయాన్ని మేము గతంలోనే చెప్పాము. బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఏ ఒక్క ప్రాజెక్టును నాణ్యతతో నిర్మించలేదని ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి విమర్శించారు. శనివారం నల్లగొండ పట్టణంలోవివిధ వార్డులలో విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మోడీ ప్రభుత్వం బీఆర్ఎస్ కు మిత్రపక్షం కాకపోతే వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఏమ్మార్పీ మెయిన్ కెనాల్ లైనింగ్ లేక కంప చెట్లు మొలుస్తున్నాయని, శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ మాత్రం లైనింగ్ వేసుకున్నాడని ఆరోపించారు. డిస్ట్రిబ్యూటరీ కెనాల్ కు లైనింగ్ వేస్తే దేవరకొండ, గుర్రంపోడుతో పాటు నల్గొండ అసెంబ్లీలోని టేయిలాండ్ వరకు కూడా నీళ్లు పారుతాయని తెలిపారు. ఎమ్మార్పీ మోటార్ ద్వారా నీళ్లు పెడితే పదిహేను రోజులకు గాని నీళ్లు రావటం లేదని పేర్కొన్నారు. ప్రాజెక్టులు పూర్తి చేయడంలో కేసీఆర్ ప్రభుత్వం పక్షపాతం వహిస్తుందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కెసిఆర్ దోచుకున్న పైసలు అన్ని రికవరీ చేసి పథకాలను అమలు చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ స్కీములను ప్రభుత్వం వచ్చిన మొదటి క్యాబినెట్ లోనే ఆమోదించి 100 రోజులలోనే అమలు చేస్తామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ వస్తే మంచి పథకాలు అమలవుతాయని ప్రజలంతా కాంగ్రెస్ కు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

బీఆర్ఎస్‌లో చేరికలు



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కంచర్ల కృష్ణారెడ్డి సమక్షంలో పట్టణంలోని 19వ వార్డు ఇంచార్జి పట్టణ పార్టీ కార్యదర్శి సందినేని జనార్ధన్ రావు ఆధ్వర్యంలో 50 మందికి పైగా యువకులు తమ కుటుంబాలతో సహా కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. కంచర్ల కృష్ణారెడ్డి వారందరికీ గులాబీ కండవాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లగొండ పట్టణ అభివృద్ధిని కాంక్షించే వారంతా బిఆర్ఎస్ పార్టీలో స్వచ్ఛందంగా చేరుతున్నారని కారు గుర్తుపై ఓటు వేసి మళ్లీ రెండోసారి కంచర్ల భూపాల్ రెడ్డి ని ఎమ్మెల్యేగా గెలిపించాలని వారికి విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా మండలంలోని వడ్డేపల్లి గ్రామానికి చెందిన బుషిపాక నరసింహ, తుంగపహాడ్ గ్రామానికి చెందిన నేతళ్ల సత్తయ్య అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న నాంపల్లి జెడ్పీటీసీ ఎలుగోటి వెంకటేశ్వర్‌రెడ్డి మృతుల గృహాలకు వెళ్లి మృతదేహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి అంత్యక్రియల నిమిత్తం ఇరువురి కుటుంబ సభ్యులకు చెరో రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వడ్డేపల్లి సర్పంచ్ బుషిపాక లీలప్రియ నాగేష్, తుంగపహాడ్ సర్పంచ్ దండిగ అలివేలు నరసింహ, వడ్డేపల్లి మాజీ సర్పంచ్ వట్టి కోటి సుధాకర్, ఎంపీటీసీ సరిత కిరణ్, బీఆర్ఎస్ మండల నాయకులు గజ్జేల గెల్వాల్‌రెడ్డి, చలమల నరేందర్‌రెడ్డి, వార్డు సభ్యులు జెట్టబోయిన శ్రీశైలం, చాపల యాదయ్య, నేతళ్ళ నరేష్, నేతళ్ళ కొండలు, నరసింహ, పుల్కరం యాదయ్య, నేతళ్ల భిక్షం, కుమార్, వడ్లకొండ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

నందికొండలో కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాలపై ప్రచారం

నవతెలంగాణ-నాగార్జునసాగర్



కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ప్రవేశపెట్టబోయే ఆరు గ్యారెంటీ పథకాలపై శనివారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని పైలాన్ కాలనీ 7వ వార్డులో గడప గడపకు వెళ్లి ప్రచారాన్ని నిర్వహించారు. అనంతరం పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో రాగానే రైతులకు రెండు లక్షల రుణమాఫీ, మొదటి ఏడాదిలోనే నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాల భర్తీ, మహిళలకు మహాలక్ష్మి ప్రతినెలా రూ. 2,500, రూ.500 గ్యాస్, మహిళలు రాష్ట్రంలో ఎక్కడ ప్రయాణం చేసిన ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి కింద ప్రతి ఇండ్లలో 200 యూనిట్లు వరకు కరెంటు ఉచితం, ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు పథకం కింద రూ.5 లక్షలిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామకృష్ణారెడ్డి, జంగయ్య,సుమన్,వేణు,నర్సింహ, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

నామినేషన్ పత్రాలతో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-దేవరకొండ



దేవరకొండ మండలం కమలాపూర్‌లో శనివారం వీరభద్రస్వామి ఆలయంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రమావత్ రవీంద్రకుమార్ నామినేషన్ పత్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. వేదశీర్వచనం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ ఎన్నికల ఇన్‌చార్జి గుత్తా అమిత్‌రెడ్డి,జెడ్పీటీసీ సలహాదారుడు మారుపాకుల సురేష్,మండలఅధ్యక్షులు టీవీఎన్.రెడ్డి, ముత్యాల సర్వయ్య,నాయిని సుధీర్‌రెడ్డి, యసాని రాజవర్ధన్‌రెడ్డి,బొడ్డు గోపాల్‌గౌడ్,కశిరెడ్డి రవీందర్‌రెడ్డి,జైహింద్ రెడ్డి,రేపాని ఇద్దయ్య,వెంకట్‌రెడ్డి,అనుపటి లక్ష్మయ్య,తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

ప్రజా సమస్యల పరిష్కారానికి తమ వంతు సహాయంగా కృషి చేస్తానని కొండమల్లేపల్లి ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి అన్నారు. శనివారం కొండమల్లేపల్లి పట్టణంలోని బీసీ, ఎస్సీ కాలనీలో పలు సమస్యలు ఉండడంతో ఆ కాలానికి చెందిన పలువురు మహిళలు ఎంపీపీ కార్యాలయానికి వచ్చి ఎంపీపీకి వారి సమస్యలను చెప్పుకోగా ఈ సందర్భంగా వారు స్పందిస్తూ వార్డులలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా వార్డుల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-నకిరేకల్



మండలంలోని మంగళపల్లి గ్రామానికి చెందిన బిజెపి నాయకులు అంతటి పిచ్చయ్య గౌడ్, యువకులు గాదరి ప్రసాద్, గాదరి శివశంకర్, పెరుమాల రాజశేఖర్, షేక్ జానీ, నర్సింగ్ శ్రీకాంత్, షేక్ అప్సర్ తదితరులు కాంగ్రెస్ నాయకులు బచ్చుపల్లి గంగాధర్ రావు ఆధ్వర్యంలో శనివారం నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వేముల వీరేశం వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

టైం పాఠశాలలో సైన్స్ పెయిర్

నవతెలంగాణ-హాలియా

స్థానిక హాలియా టైం పాఠశాలలో శనివారం ఎస్ యల్ స్ సైన్స్ పెయిర్ ను ఘనంగా నిర్వహించరు. ఈ కార్యక్రమం కి ముఖ్య అతిధిగా హాలియా ఎస్ ఐ శోభన్ బాబు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించి అనంతరం ఆయన మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానం పై అవగాహన కల్పిస్తూ పర్యావరణాన్ని పరిరక్షిస్తూ అభివృద్ధిని ఎలా సాధించాలి అనే అంశాలపై సైన్స్ ప్రాజెక్టులు చేసినందుకు విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ మంద నరేందర్ రెడ్డి, ప్రిన్సిపల్ కత్తి కోటిరెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ-మునుగోడు

మండలంలోని చీకటి మామిడి గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన ఒగ్గు నరసమ్మ శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ తాటికొండ సంతోష సైదులు శనివారం మృదురాలి ఇంటికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించి రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు . ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికి అండగా ఉండేందుకు తమ సొంత సహాయమును అందజేసి ఆ కుటుంబానికి అండగా ఉండడమే తమ లక్ష్యం అన అన్నారు. ఈ కార్యక్రమంలో పగిల్ల నగేష్ ఏరుకొండ రవితేజ బోయపల్లి రాములు , షేక్ ముస్తఫా , కొంపెల్లి శీను , రావడం వెంకన్న , జీడిమడ్ల శీను తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నాంపల్లి: -మండలంలోని దేవత్‌పల్లి గ్రామపంచాయతీకి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త ముదిగొండ రవి తల్లి ముదిగొండ ఎల్లమ్మ వారం రోజుల కింద అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న నాంపల్లి ఎంపీపీ ఏడుదొడ్ల శ్వేతా రవీందర్ రెడ్డి శనివారం ఎల్లమ్మ కుటుంబ సభ్యులకు ఖర్చుల నిమిత్తం రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవత్‌పల్లి గ్రామపంచాయతీ సర్పంచ్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు, బీఆర్ఎస్ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

ముగిసిన కబడ్డీ పోటీలు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తున్న అంతర్ కళాశాలల పురుషుల కబడ్డీ పోటీలు శని వారం ముగిశాయి పురుషుల విభాగంలో ఎన్జీ కళాశాల నల్లగొండ ప్రథమ స్థాన%శీ% ఎం కే ఆర్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల దేవరకొండ ద్వితీయ స్థానంలో నిలిచాయి. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు .ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ కార్యదర్శి డాక్టర్ జి ఉపేందర్ రెడ్డి యూనివర్సిటీ ఫిజికల్ డైరెక్టర్లు డా మురళి, డా శ్రీనివాస్ రెడ్డి మరియు ఇతర పీడీలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోరుతూ బీర్ల అనిత ప్రచారం

నవ తెలంగాణ- ఆలేరు టౌన్

ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బిర్లా. ఐలయ్య గెలుపుకోరుతూ, ఐలయ్య సతీమణి బిర్లా అనిత, ఆలేరు పట్టణంలో శనివారం కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కూసుకుంట్ల గెలవాలని సింధూర అభిషేకం

నవతెలంగాణ-మర్రిగూడ

మునుగోడు బీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అత్యధిక మెజార్టీతో విజయం సాధించాలని కోరుతూ శనివారం మర్రిగూడ మండలం దామెర భీమనపల్లి గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో ఎంపీటీసీ సిలువేరి విష్ణు ఆధ్వర్యంలో స్వామివారికి సింధూర అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే గెలుపు కోసం ప్రతి బీఆర్ఎస్ కార్యకర్త ఒక యుద్ధ సైనికులా పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు నడిమింటి శ్రీను,మాలగిరెడ్డి కృష్ణారెడ్డి, గొడ్డటి నరసంహ,మునుగాల నాగిరెడ్డి,సిలివేరు వెంకటయ్య,మునుగాల వెంకట్ రెడ్డి,గోరిగ రమేష్, అంబళ్ల రవి గౌడ్, బోడ వెంకటయ్య,పంతంగి మహేష్‌గౌడ్,నారెడ్డి వెంకటరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘ సమావేశం

నవతెలంగాణ-మాడుగులపల్లి

మండల కేంద్రంలో శనివారం సుశ్రుత గ్రామీణ వైద్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొనుగోటి హనుమంతరావు మాట్లాడుతూ గ్రామీణ వైద్యులకు ప్రభుత్వం గుర్తింపునివ్వాలని కోరారు. గ్రామాల్లో ఉంటూ,పేదలకు వైద్య సేవలు సహాయం అందిస్తున్న తమను ప్రభుత్వం గుర్తించి, పారామెడికల్ కోర్స్‌కు సంబంధించిన శిక్షణ ఇప్పించి,సర్టిఫికెట్స్ ఇవ్వాలని కోరారు. ప్రతి మండలకేంద్రంలో గ్రామీణ వైద్యుల సంఘ భవనం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు చారి, మండల కార్యదర్శి పగిలిమర్రినాగేందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.